# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

సంపుటి: 11 సంచిక: 372 ఆదివారం 03-08-2025 పేజీలు: 08 వెల రూ. 3 www.epaperjournalistdiary.com


ఎన్టీఆర్ అన్న కోసం మా మూవీ టైటిల్ మార్చుకున్నాం



8లో..

# డ్రగ్స్ తీసుకుంటే వణుకు పుట్టిస్తాం



- కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గుతుంది
- పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో పాలసీ
- స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీ ఏర్పాటు
- డగ్స్, గంజాయి నియంత్రణకు ఈగల్ ఫోర్స్
- స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:** రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి తీసుకుంటే వణుకు పుట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి నిషేదిత మత్తు పదార్థాలు సప్లై చేసినా కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ సప్లై చేసేవాళ్లు తెలంగాణ వైపు చూసేందుకు కూడా భయపడాలని, అందుకే ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ తీసుకునే వారు ఎంతటి పెద్దవారైనా ఈగల్ ఫోర్స్ వదిలిపెట్టదని నొక్కి చెప్పారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవాలంటే భయం కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో

మిగతా 2వ పేజీలో..

## 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

- హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు..
- తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా.. ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు..
- రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి.. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు: కేటీఆర్



## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ..

- నాకు మంత్రి పదవి కావాలని అడగలేదు.. వద్దని చెప్పలేదు..
- బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుంది..
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ: బండి సంజయ్



## బీఆర్ఎస్‌ను ఏకిపారేసిన ఈటల..

- బీఆర్ఎస్‌కి ఓబీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు
- రిజర్వేషన్ల పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారు
- మోసం చేసింది కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు
- రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి
- బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి భరతం పడతాం : ఈటల



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:** హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని

మిగతా 2వ పేజీలో..

## సొంతవారు వెయిటింగ్.. బయటివారికి పోస్టింగ్

- పురపాలక శాఖలో 32 మంది కమిషనర్లు వెయిటింగ్
- డిప్యుటేషన్‌పై వచ్చిన వారికి కమిషనర్లుగా చాన్స్
- కొన్ని చోట్ల ఇన్‌చార్జీలుగా చక్రం తిప్పుతున్న మేనేజర్లు



**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో జూన్‌లో భారీ సంఖ్యలో జరిగిన మున్సిపల్ కమిషనర్ల బదిలీలు కొత్త సమస్యను తెరమీదకు తెచ్చాయి. సాధారణ బదిలీలపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ బదిలీలు, పదోన్నతుల ద్వారా 129 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. అయితే, ఈ బదిలీల్లో మున్సిపల్ శాఖకు చెందిన కమిషనర్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 'ఆన్ డ్యూటీ'పై

మిగతా 2వ పేజీలో..

## కేసీఆర్ కు ఉచ్చు బిగుస్తోందా..? మహేష్ గౌడ్ చెప్పిన నిజం..!

- కాళేశ్వరం కమిషన్ స్పష్టం చేసింది.. కేసీఆర్ దోషి
- కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడు
- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రమాదకరం.. మేము మేల్కొని ఆపించాం
- కాంగ్రెస్‌లో గ్రూపులు పార్టీ బలం : మహేష్ గౌడ్



## ఢిల్లీకి 500 సార్లు వెళ్తాం..

- మీకు ఎందుకు బాధ
- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రయాణం
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్




## ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం కొర్రీలు

- నిబంధనల పేరిట అడ్డగింతలు
- ఇండ్ల నిర్మాణానికి కేంద్రంపై ఆధారపడలేదు
- కేంద్రం సహకరించకున్నా ఇండ్ల నిర్మాణం ఆగదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## ఇక్కడ ఉంది సీబీఎన్.. వైఎస్ జగన్‌కు వార్నింగ్ ఇచ్చిన సీఎం!

- అతను పశువువా, మనిషా
- లేపేస్తే చూడడానికి ఇక్కడ ఉంది సీబీఎన్
- నేరస్తులు రాజకీయ ముసుగులో వస్తున్నారు
- ముసుగులు తొలగించాల్సిన అవసరం ఉంది



## కొడుకు పీటీఎంకు హాజరైన మంత్రి లోకేశ్

- కుమారుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లిన మంత్రి లోకేశ్
- పాఠశాలలో నిర్వహించిన పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి
- అర్ధాంగి బ్రాహ్మణితో కలిసి వెళ్లిన ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకున్న లోకేశ్
- ఇలాంటి క్షణాలు చాలా ప్రత్యేకమని వ్యాఖ్య





# సొంతవారు వెయిటింగ్.. బయటివారికి పోస్టింగ్

**మొదటిపేజీ తరువాయి**

వచ్చిన వారికి కూడా పోస్టింగులు దక్కాయి. మరోవైపు మున్సిపల్ శాఖకు చెందిన 32 మంది కమిషనర్లకు ఎలాంటి పోస్టింగులు ఇవ్వకుండా 'వెయిటింగ్'జాబితాలో పెట్టారు. కొన్ని మున్సిపాలిటీల్లో మేనేజర్లుగా ఉన్న వారికే మున్సిపల్ కమిషనర్లుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. పదోన్నతులు, ఆన్‌డ్యూటీపై వచ్చిన వారికి బదిలీల్లో ప్రాధాన్యత దక్కడంతో సొంత శాఖకు చెందిన కమిషనర్లు పోస్టింగు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వెయిటింగ్‌లో ఉన్న 32 మంది కమిషనర్లలో 25 మంది స్పెషల్ గ్రేడ్, గ్రేడ్ వన్ కమిషనర్ హోదాలో ఉన్న వారే కావడం గమనార్హం. వీరిలో కొందరికి '100 రోజుల ప్రణాళిక'ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించినా నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తున్నారు.

తమకు భవిష్యత్తులో పోస్టింగు వచ్చినా వెయిటింగ్ పీరియడ్‌కు సంబంధించిన వేతనాలు తిరిగి పొందడంలో ఆర్థిక శాఖ నుంచి ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వెయిటింగ్ జాబితాలో ఉన్న ఇద్దరు స్పెషల్ గ్రేడ్ కమిషనర్లు పదవీ విరమణ గడువుకు చేరువలో ఉన్నారు. పోస్టింగ్ లేకుండా రిటైర్ అయితే తమకు దక్కాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందకుండా పోతాయనే ఆందోళనలో వారు ఉన్నారు.

**బయటి నుంచి వచ్చినవారిదే హవా**

రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్లు గ్రేడ్ 1, 2, 3తో పాటు స్పెష ల్ గ్రేడ్, సెలక్షన్ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నారు. వీరి లో గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల ద్వారా నేరుగా ఎంపికైన వారితోపాటు కొందరు మేనేజర్ల స్థాయి నుంచి, మరికొందరు సెక్రటేరియట్ సర్వీసుల నుంచి పదోన్నతులపై కమిషనర్లుగా వచ్చారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖ లకు చెందిన వారు కూడా 'ఆన్‌డ్యూటీ'పేరిట తమ పర పతి ఉపయోగించి మున్సిపల్ కమిషనర్లుగా పోస్టింగులు దక్కించుకున్నారు.

అయితే, పదోన్నతులు, ఆన్ డ్యూటీలు ఇవ్వడంలో మున్సిపల్ కమిషనర్ల ఖాళీలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో సొంత శాఖకు చెందిన వారిని వెయిటింగ్ జాబితాలో చేర్చి, బయటి నుంచి వచ్చినవారికి పోస్టింగులు ఇచ్చారు. పోస్టింగుల్లో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సిఫారసులు, ఒత్తిళ్లతో పాటు ఇతర అంశాలు కూడా కీలక భూమిక పోషించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ తరహాలో పోస్టింగులు పొందిన వారు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు కీలక మున్సి పాలిటీల్లో తిష్ట వేశారనే విమర్శలు ఉన్నాయి.

పదోన్నతులు, ఆన్‌డ్యూటీ ద్వారా కమిషనర్లుగా పోస్టింగులు పొందిన వారికి పురపాలన, పట్టణాభివృద్ధిపై అనుభవం లేకపోవడం కూడా క్షేత్ర స్థాయిలో పలు సమస్యలకు దారితీస్తోంది. గత నెలలో జరిగిన బదిలీల్లో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు వెయిటింగ్ జాబితాలో ఉన్న కమిషనర్లకు పోస్టింగులు ఇచ్చే ప్రతిపాదనలు ప్రస్తుతం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది.

# డ్రగ్స్ తీసుకుంటే వణుకు పుట్టిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పాలసీ ద్వారా క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గుతుందని వ్యాఖ్యానించారు. అందుకే పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ పాలసీని రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చాలా పరిమితమైన పాత్ర విధించామన్నారు. 'చాలా లోతుగా ఆలోచించి తెలంగాణ క్రీడా పాలసీని తీసుకొచ్చాం. ఇప్పటి వరకూ రాష్ట్రానికి క్రీడా విధానం ఏది లేదు. క్రీడా పాలసీ లేకపోవడంతో యువత పెడదారి పడుతోంది. ఈ మధ్య కాలంలో తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కేసులు బాగా పెరిగాయి. అందుకే నియంత్రణకు ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశాం. దేశంలో క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉన్నది. తెలంగాణ చైతన్యవంతమైన గడ్డ. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడారు. అలాంటి యువత ఇప్పుడు వ్యసనాల బారిన పడుతున్నారు. క్రీడల్లో తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడేలా క్రీడా పాలసీని తీసుకొస్తున్నాం. క్రీడలతో పాటు వివిధ రంగాల్లో విజయవంతమైన వారితో బోర్డు ఏర్పాటు చేశాం. 1956లో




జరిగిన ఒలంపిక్స్‌లో నాలుగో స్థానం సాధించిన ఫుట్‌బాల్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన వారు 9 మంది ఉన్నారు. అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్ రెడ్డి, సిరాజ్, నిక్కత్ జరీన్, దీప్తి లాంటి అనేక మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిరాజ్, నిక్కత్ జరీన్‌కు గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు హైదరాబాద్‌లో ఇంటి స్థలం ఇచ్చి ప్రోత్సహించాం. ఫారా ఒలంపిక్స్‌లో రాణించిన దీప్తికి కోటి రూపాయల నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం ఇచ్చాం' అని రేవంత్ రెడ్డి చెప్పారు.

**ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధం**

'చదువులోనే కాదు క్రీడల్లో రాణించినా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందనే సందేశం ఇచ్చాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల క్రీడా మైదానాలు ఫంక్షన హాల్స్‌గా మారాయి. సన్బర్న్ లాంటి ఈవెంట్స్‌కు వేదికగా మారాయి. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ రాకపోవడం దేశానికే అవమానం. ఒలింపిక్స్‌లో దేశానికి 71వ స్థానం రావడం అందరూ ఆలోచించాల్సిన విషయం. దక్షిణ కొరియాలో స్పోర్ట్స్ యూనివర్సిటీకి 16 బంగారు పతకాలు వచ్చాయి. ఒక్క అమ్మాయే 3 పతకాలు గెలుచుకున్నది. తెలంగాణను క్రీడలకు వేదిక చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. విజన్ డాక్యుమెంట్ 2047లో స్పోర్ట్స్ పాలసీకి చాప్టర్ కేటాయించాం. నేషనల్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, వరల్డ్ మిలటరీ గేమ్స్‌ను నిర్వహించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నది. వచ్చే ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధమని ప్రకటించాం. కానీ, అందులో ఒక్క పతకం కూడా రాకపోతే మొహం ఎక్కడ పెట్టుకుంటాం? 2026లో ఖేల్ ఇండియా నిర్వహణకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరాం. ఒలింపిక్స్‌లో రెండు విభాగాల నిర్వహణకు సిద్ధమని కేంద్రానికి తెలిపాం. తెలంగాణ క్రీడా విధానం కేవలం ఒక కాగితం కాదు.. బంగారు రేకులతో రాసిన పత్రం. ఒలింపిక్స్‌లో పతకం తేవడమే లక్ష్యంగా పనిచేస్తాం. క్రీడాలకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయిస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగసార నందిని, నిశిక అగర్వాల్, ధనుష్ శ్రీకాంత్, పవన్ కల్యాణ్, సాయి తేజలకు ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందచేయడంతో పాటు కోచ్‌గా శివకుమార్‌ను నియమించారు.

# బీఆర్ఎస్‌ను ఏకిపారేసిన ఈటల..

**మొదటిపేజీ తరువాయి**

ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమీషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్దంగా 9th సెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు,




బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు ఆత్మశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతాం.' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ..

- **నాకు మంత్రి పదవి కావాలని అడగలేదు.. వద్దని చెప్పలేదు..**
- **బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది..**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ: బండి సంజయ్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. మంత్రి పదవి నాకు వద్దని చెప్పలేదు, కావాలని నేను అధిష్టానాన్ని అడగలేదన్నారు. క్రమశిక్షణ గల బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలాంటిది కాదు బీజేపీ అన్నారు. నాకు మా నాయకత్వం ఏ బాధ్యత ఇచ్చినా నేను నిర్వహిస్తా.. రైతును రారాజును చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యం.. 11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మోడీదే అని



బండి సంజయ్ పేర్కొన్నారు.

ఇక, రైతులు ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకు పైగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది మోడీ సర్కార్.. అలాగే, కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ చేశాం.. పదవ తరగతి బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# కేసీఆర్ కు ఉచ్చు బిగుస్తోందా..?

- **కాళేశ్వరం కమిషన్ స్పష్టం చేసింది.. కేసీఆర్ దోషి**
- **కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడు**
- **బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రమాదకరం.. మేము మేల్కొని ఆపించాం**
- **కాంగ్రెస్‌లో గ్రూపులు పార్టీ బలం : మహేష్ గౌడ్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రస్తావిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నేరుగా తప్పుబట్టారు. "కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ స్పష్టంగా చెప్పింది - కేసీఆర్ దోషి. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడు," అని ఆరోపించారు.

ఇంజనీర్లు సూచించిన సాంకేతిక అంశాలను పక్కన పెట్టి, తన స్వార్థ ప్రయోజనాల కోసం కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నాడని విమర్శించారు. "తనకు ఇష్టం ఉన్న చోటే ప్రాజెక్టు కట్టాలని ఆదేశాలు ఇచ్చాడు. ఇప్పుడు రెండే పిల్లర్లు కుంగాయని అంటున్నారు... ఇది చిన్న విషయం కాదు," అని అన్నారు.

"ఈ కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా? ప్రభుత్వ సొమ్ము తిన్న వారు కక్కక తప్పదు," అని హెచ్చరించారు. అలాగే, "సుతి లేని సంసారం చేసి 8 లక్షల కోట్లు అప్పు చేశావు. కేసీఆర్ కుటుంబం అంటే అబద్ధాల పుట్ట," అని తీవ్రంగా దుయ్యబట్టారు. "మీ చేతకానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టు వస్తోంది. మేము మేల్కొని ఫిర్యాదు చేశాకే ప్రాజెక్టు పనులు ఆగాయి," అని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి శాశ్వత నష్టం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. "కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు సహజం. గ్రూపులు ఉండాలి. పాత నీరు, కొత్త నీరు కలిసే పార్టీ బలంగా ఉంటుంది," అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో అందరూ ఒక్కటై పార్టీ విజయం కోసం పనిచేస్తారని స్పష్టం చేశారు. "గ్రూపుల వల్ల పార్టీకి నష్టం జరగకుండా చూసుకోవడం మా బాధ్యత," అని చెప్పారు.



# 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

- **హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు..**
- **తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా.. ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు..**
- **రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి.. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు: కేటీఆర్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధ శతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా... ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని - ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని - ఢిల్లీకి పోవడం! మూడో పని - ఖాళీ చేతులతో తిరిగి రావడం!

అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు - రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు - గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. "ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.

కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం... ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం కొర్రీలు

- **నిబంధనల పేరిట అడ్డగింతలు**
- **ఇండ్ల నిర్మాణానికి కేంద్రంపై ఆధారపడలేదు**
- **కేంద్రం సహకరించకున్నా ఇండ్ల నిర్మాణం ఆగదు**
- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం అనేక కొర్రీలు పెడుతోందని, నిబంధనల పేరిట అడ్డుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా శనివారం మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆగబోదని ఆయన స్పష్టంచేశారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని, ఇది తుదిదశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్ధిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయని స్పష్టంచేశారు. ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు. ఒక దశ, దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిందని, వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని, కనీస వసతులు కూడా లేవన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు కేటాయించబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబంధించినవే ఉన్నాయని, ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పు రాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు.

# ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- **త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని**
- **2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక**
- **ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య**
- **ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ**

**జర్నలిస్ట్ డైరీ, న్యూఢిల్లీ:**

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం



అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది.

గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు.

ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# సీఎం.రమేష్ వ్యాఖ్యలతో అయోమయంలో కమ్మ సంఘాలు

- **కేటిఆర్ కమ్మ వారిని తిట్టినట్లు ఆధారాలు బయట పెట్టాలి!**
- **లేకుంటే సీఎం రమేష్ క్షమాపణ చెప్పాలి**
- **కమ్మ వారిని బీజేపీ పావులుగా వాడ బోతుందా?**



**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో(ఆగస్టు 02):**
గత వారం కిందట బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక సమావేశంలో సీఎం రమేష్ ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి 16 వందల కోట్ల పనులు సీఎం రమేష్ కు ఇచ్చినట్లు ఆయన విమర్శనాత్మకమైన ఆరోపణ చేసిండు. కానీ సీఎం రమేష్ మాట్లాడాల్సింది కేటీఆర్ మాట్లాడిన అంశంపై మాత్రమే ఆయన కౌంటర్ ఇవ్వాల్సి ఉంది కానీ ఆయన ఈ సందర్భంగా కమ్మ కులాన్ని అవమాన పరచే విధంగా కేటీఆర్ ఎప్పుడో కమ్మ వారిని నా కొడుకులు అని తిట్టినట్లు ఇప్పుడు చెప్పుకు వచ్చాడు. అంటే అసలు విషయం మీద మాట్లాడకుండా కమ్మ కులాన్ని ఎందుకు సీఎం రమేష్ టార్గెట్ చేయాల్సి వచ్చింది? ఇది అర్థం కాని సంఘాల వాళ్ళు సీఎం రమేష్ ను నిలేయకుండా, కేటీఆర్ ను టార్గెట్ చేయటం ఏమిటి? ఇందులో ఎలాంటి రాజకీయ అవసరాలు ఉన్నాయో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది, లేకుంటే ఇదే అయోమయం లో కొట్టుమిటాడాల్సిందే?

ఇక్కడ రాజకీయ పార్టీలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం తిట్టుకోవడం సహజమే కానీ మధ్యలో కులాల ప్రస్తావన ఎందుకు వస్తుంది? ఎప్పుడైనా ఆలోచన చేశామా? సీఎం రమేష్ కేటీఆర్ ను డైరెక్ట్ గా కౌంటర్ ఇవ్వలేక మధ్యలో కమ్మ కుల ప్రస్తావన తెచ్చి కమ్మ వాళ్ళను రెచ్చగొట్టి బిఆర్ఎస్ కు వారిని దూరం చేయాలనే కుట్ర ఉందనేది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.. నిజంగా కేటీఆర్ కమ్మ వాళ్లని దుర్భాషలాడి ఉంటే మరి ఆనాడు ఎందుకు మూసుకొని ఉన్నట్లు? ఇప్పుడే ఎందుకు గుర్తుకు వచ్చింది ?
దీనిపై జెట్టి కుసుమకుమార్ మాట్లాడుతూ సీఎం రమేష్ ముందు కేటీఆర్ మాట్లాడిన అంశంపై సాక్ష్యాలను చూపెట్టాలని, దీనిపై కేటీఆర్ కూడా స్పందించాలని అన్నారు. జెట్టి అవగాహనతో మాట్లాడినట్లు ఉంది. నిజమే ఒకరకంగా ముందు సీఎం రమేష్ ఆధారాలు చూపెట్టాలి ఆతరువాత ఆ ఆధారాలు నిజమైతే అప్పుడు కేటీఆర్ ను హైదరాబాద్ నడి రోడ్డుపై నిలబెట్టవచ్చు. ఆది వదిలేసి కొంతమంది సంఘాల పేరుతో అవగాహన లేకుండా ప్రెస్ మీట్ లు పెట్టి ఆవేశ పడటం సరైంది కాదేమో? జెట్టి కుసుమకుమార్ లాగా అవగాహనతో మాట్లాడాల్సింది! ముందు సీఎం రమేష్ ను నిలేయకుండా ఎన్ని మాట్లాడినా వృదా ప్రాయేసే! అసలు దీనిపై మాట్లాడకుండా ఉండటమే మంచిదేమో? ఎందుకంటే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల కోసం కమ్మ వారిని బిఆర్ఎస్ నుండి లేక ఆ పార్టీ కి వ్యతిరేకంగా మార్చటం కోసం బీజేపీ ఆటలో సీఎం రమేష్ ఆడుతున్న ఒక రాజకీయ క్రీడ గానే మనకు అరథం కావాలి.. ఏదైనా ఆధారాలు లేకుండా ఎవర్ని మనం ముందుగా విమర్శ చేయటం సర్దింది కాదు.. ఈ ఎపిసోడ్ లో సీఎం రమేష్ ను ఆధారాలకోసం కమ్మ వారు గట్టిగా ప్రశ్నించి నిలేయాల్సిన అవసరం ఉంది.



## కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశ అవకాశాలు

**జర్నలిస్ట్ డైరీ కోడంగల్ ఆగష్టు 02:-**
కోడంగల్ నియోజకవర్గం కోస్గి మున్సిపల్ కేంద్రంలో గల ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో 20252026 విద్యాసంవత్సరానికి మిగిలిన సీట్లకు దరఖాస్తులు కోరడం జరిగింది కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల AICTE,JNTUHకి అనుబంధంగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తోన్న కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఆధునిక మౌలిక సదుపాయాలు,నాణ్యమైన బోధన,పరిశ్రమ అనుభవంతో కూడిన ప్రాక్టికల్ శిక్షణ ఈ కళాశాల ప్రత్యేకతలు.
ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు 1.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (CSE),2. డేటాసైన్స్(CSD)3.కంప్యూటర్ సైన్స్ అండ్ మిషిన్ లెర్నింగ్ (CSM)ఈ కోర్సులు ఆధునిక టెక్నాలజీ రంగంలో అధిక ఉద్యోగావకాశాలు కల్పించేందుకు డిజైన్ చేయబడ్డాయి.విద్యార్థులకు ప్రాజెక్ట్ వర్క్, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమ అనుభవం లభిస్తాయి.దరఖాస్తు చేసుకునే విద్యార్థులు
ఇంటర్మీడియట్ ఎంపీసీ ఉత్తీర్ణత అయిన విద్యార్థులు అర్హులు.పూర్తి వివరాల కోసం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ను 8096907524 సంప్రదించాలి అని తెలిపారు.




## పెన్షన్ దారులు సింహ గర్జన సభ విజయవంతం

- **ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ ఆగస్టు 2 :-**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ పెంచాలి అని చలో కోడంగల్ పెన్షన్ దారులు సింహ గర్జన సభ కేవిఎస్ వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ 4000/ నుండి 6000/ లకు చేయూత పెన్షన్ ఒంటరి మహిళలకు 2000/ నుండి 4000/ లకు పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకపోవడం అనేది విడ్డూరమని మండి పడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పందించి అమలు చేయాలని ఆగష్టు 13 న హైదరాబాద్ లో మహా గర్జన నిర్వహిస్తున్నాం అని తెలియచేసారు.హామీని అమలు చేయనిచో తెలంగాణవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు,అంబేద్కర్ ప్రజాసంఘాలు, విద్యార్థి,యువజన సంఘాలు, స్వేరోస్ నాయకులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం

## అసోసియేషన్ నూతన కమిటీ



- **అభినందించిన పీఏసీ చైర్మన్ గాంధీ**

**జర్నలిస్ట్ డైరీ, రంగారెడ్డి జిల్లా బ్యూరో(ఆగస్టు 02) :**
శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించి , అభినందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.... పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ సహా ఇతర ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై సుదీర్ఘంగా పీఏసీ చైర్మన్ గాంధీ తో చర్చించారు.
పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... స్నేహపూర్వకంగా స్పందించి, నూతనంగా నియమితమైన అసోసియేషన్ కార్యవర్గానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియచేస్తున్నాను తెలియచేసారు.
అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని , మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పారిష్కారం అయ్యలే తన వంతు కృషి చేస్తానని , నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు - అధ్యక్షుడు ఏ.ఆర్. పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, ఖజాంచి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.
వీరితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అసోసియేషన్ నాయకులు పి. అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, గాయం భీష్మా రెడ్డి, బరుసు వెంకటేశ్వరరావు, బందా నరేంద్రబాబు, ఎన్.ఎస్. రావు, ఏ.బీ.ఎన్ శ్రీనివాసరావు శ్రీనివాస్ శంకర్ , డి. విజయ్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎండీ సాహెబ్ హుస్సేన్ జన్మదిన వేడుకలు

**జర్నలిస్ట్ డైరీ, వీణవంక(ఆగస్ట్ 02):**
మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూ... ఎండీ సాహెబ్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ కి చిత్త శుద్ధితో,అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీ సైనికునిగా పని చేస్తూ, మండలంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,రాచపల్లి సంపత్,మోటం శ్రీనివాస్, అందె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**వీణవంక, ఆగస్ట్ 02(జర్నలిస్ట్ డైరీ)**
మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
అనంతరం వారు మాట్లాడుతూ... ఎండీ సాహెబ్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ కి చిత్త శుద్ధితో,అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీ సైనికునిగా పని చేస్తూ, మండలంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్ రెడ్డి,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,రాచపల్లి సంపత్,మోటం శ్రీనివాస్, అందె కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏ ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి వినతి పత్రం వీఆర్ఏ జేఏసీ కమిటి

**జర్నలిస్ట్ డైరీ పరిగి ఆగస్టు 02:–**
వికారాబాద్ జిల్లా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, VRAJAC అధ్యక్షులు. పూజారి శ్రీకాంత్ వికారాబాద్ అధ్యక్షులు. అశోక్ పరిగి మండల అధ్యక్షులు యాదయ్య యాలాల అధ్యక్షులు. శ్రీనివాస్ పెద్దెముల్ అధ్యక్షులు. జనార్ధన్ పుడర్. శ్రీనివాస్ దారుర్ మండల. అధ్యక్షులు. సంగమేశ్వర్‌బొంరాస్‌పేట అధ్యక్షులు.రమేష్ లతో కలిసి 61 మంది పైబడి ఉన్న వీఆర్ఏ లకు వారసత్వ ఉద్యోగాలు కలిపించడం కోసం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి శుక్రవారం వారి నివాసంలో వినతిపత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2020లో సెప్టెంబర్ 9న అసెంబ్లీలో విఆర్ఏలకు పెన్షన్ మరియు వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం జరిగిందని ఇచ్చిన హామీ మేరకు వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల సమ్మె పోరాట ఫలితంగా రెవెన్యూ అధికారుల సమీక్షంలో జేఏసీ నాయకులతో చర్చించిన రాష్ట్ర ప్రభుత్వం 81 జీవోను విడుదల చేయడం జరిగిందని. డిగ్రీ పూర్తయిన వీఆర్ఏలకు జూనియర్ అసిస్టెంట్ ఇంటర్ పూర్తయిన వారికి రికార్డు అసిస్టెంట్ పదవ తరగతిలో ఉన్న వారికి ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ గా రెవెన్యూ శాఖలో సంబంధిత వివిధ శాఖలలో ఉద్యోగాలు కల్పించి మిగతా 3797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని జీవో నెంబర్ 81 85 ప్రకారం వారసులకు ఉద్యోగలు కలిపిస్తారని వేయి కళ్ళతో ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నా, ప్రభుత్వానికి సేవలు అందిస్తున్నా ఇదే విషయాన్ని వివిధ మంత్రులకు రెవెన్యూ శాఖ మంత్రి కి విన్నవించడం జరిగింది అదేవిధంగా మా సమస్యలను త్వరగా పరిష్కరించి మిగిలిన వీఆర్ఏ లకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వని కోరుతున్నట్లు తెలిపారు.

వార్డులలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడి

## సమస్యల సేకరణ లో ఎమ్మెల్యే వీరులపల్లి శంకర్..

- **విద్యుత్ సమస్య పై మున్సిపల్ 6,7,8,9 వార్డులలో పర్యటన..**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
కాలనీ ఎలా ఉంది.. సమస్యలు ఉన్నాయా.. కరెంటు వస్తుందా లేదా.. ఏం కోరుకుంటున్నారు.. సాధారణంగా జర్నలిస్టులు కాలనీలో తిరుగుతూ పెన్ను, పేపర్ పట్టుకుని ఇలాంటి సమస్యల గురించి తెలుసుకొని రాస్తుంటారు. ప్రజలు వాళ్ళ ముందు సమస్యలు ప్రస్తావిస్తుంటారు. తాజాగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా కాసేపు జర్నలిస్టు అవతారం ఎత్తి సమస్యలపై గురి పెట్టారు. పట్టణంలోని 6, 7, 8, 9 వార్డుల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన ఆయన ఆయా వార్డుల్లో అవసరమున్న ట్రాన్స్ ఫార్మర్ లు, విద్యుత్ స్తంభాలు, వైర్లు వంటివి ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఆయా వార్డులలో విద్యుత్తులో వోల్టేజి సమస్యలు తీవ్రంగా ఉండడం, స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు అవసరం మేరకు లేకపోవడం, కాలం చెల్లిన కరెంటు వైర్ల కారణంగా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరా వార్డుల్లో పర్యటించిన ఆయన సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, ప్రవీణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మున్సిపల్ ను అద్దంలా మారుద్దాం..**
షాద్ నగర్ మున్సిపల్ ను అద్దంలా అందంగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చారు. వార్డుల పర్యటన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యం కారణంగా వార్డుల వారీగా ఎన్నో సమస్యలు ఉత్పన్నం అయ్యాయని పేర్కొన్నారు. వార్డుల వారీగా తిరుగుతూ సమస్యలను సేకరించి వాటిని పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని ఆయన వివరించారు. వార్డులలో విద్యుత్, తాగునీరు, రహదారులు, కాలువల సమస్యలు తన దృష్టికి వచ్చాయని వాటన్నింటినీ పరిష్కరిస్తారని ఆయన వివరించారు. ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల పరిష్కారం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో గ్రామీణ ప్రాంతాలలోనూ పర్యటించి సమస్యలు తెలుసుకుంటానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమస్యల విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కూడా అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయడం లేదని, అవసరమైన నిధులు సమకూరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఇ శ్యాంసుందర్ రెడ్డి, ఏడి సత్యనారాయణ, పట్టణ ఏఈ వినోద్ కుమార్, రూరల్ ఏఈ షణ్ముఖ రెడ్డి, పార్టీ శ్రేణులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు..





# గ్రంథాలయ శాస్త్ర పితామహుడు -ఎస్.ఆర్. రంగనాథన్

ఎస్.ఆర్. రంగనాథన్ (1892-1972), భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. గ్రంథాలయ శాస్త్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన దార్శనికుడు. గొప్ప ఆలోచనా పరుడు. సిద్ధాంత రూపకల్పనలోనూ ఆచరణ లోనూ తన విశిష్టతను చాటారు. ఆయన జన్మదినం, ఆగస్టు 12, భారతదేశంలో గ్రంథాలయాధ్యక్షుల దినోత్సవం గా జరుపుకోబడుతుంది. రంగనాథన్ రూపొందించిన "గ్రంథాలయ శాస్త్ర ఐదు సూత్రాలు (ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ )"
"కోలన్ వర్గీకరణ విధానం (కోలన్ క్లాసిఫికేషన్)" గ్రంథాలయ శాస్త్రంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి. ఆయన రచనలు, సిద్ధాంతాలు, విద్యా సంస్థలకు అందించిన సేవలు ఆధునిక గ్రంథాలయ వ్యవస్థలకు బలమైన పునాదులను వేశాయి.

**రంగనాథన్. బాల్యం, విద్య:**
శియాళి రామమృతం రంగనాథన్ 1892 ఆగస్టు 12న తమిళనాడులోని సిర్కాళి జిల్లా శియాళి గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి రామమృతం, తల్లి సీతాలక్ష్మి. చిన్నతనంలోనే రంగనాథన్ అసాధారణమైన తెలివితేటలు, జ్ఞాన పిపాసను ప్రదర్శించారు. మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో గణితశాస్త్రంలో బీఏ, ఎంఏ డిగ్రీలు పొందారు. గణిత శాస్త్రంలో ఆయనకు ఉన్న పట్టు ఆయన తర్వాతి కాలంలో గ్రంథాలయ శాస్త్రంలో విశ్లేషణాత్మక విధానాలను రూపొందించడంలో ఉపయోగపడింది.
రంగనాథన్ మొదట గణిత ఉపాధ్యాయుడిగా వివిధ కళాశాలల్లో పనిచేశారు. అయితే, 1924లో మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రంథాలయాధ్యక్షుడిగా నియమితులైనప్పుడు ఆయన జీవితం కొత్త మలుపు తిరిగింది. ఈ పదవి ఆయనకు సవాలుగా, స్ఫూర్తిగా నిలిచింది. గ్రంథాలయ శాస్త్రంలో ప్రాథమిక శిక్షణ లేనప్పటికీ, ఆయన స్వీయాధ్యయనం, అంకితభావం ద్వారా ఈ రంగంలో అపూర్వమైన రచనలు చేయగలిగారు.

**లండన్ శిక్షణ - గ్రంథాలయ శాస్త్రంలో విప్లవం:**

1924లో, గ్రంథాలయ శాస్త్రంలో ఆధునిక పద్ధతులను అభ్యసించేందుకు రంగనాథన్ లండన్‌లోని యూనివర్సిటీ కాలేజ్ లండన్‌లో చేరారు. అక్కడ ఆయన గ్రంథాలయ నిర్వహణ, వర్గీకరణ విధానాలపై లోతైన అధ్యయనం చేశారు. లండన్‌లో గడిపిన సమయం ఆయన ఆలోచనలను విస్తృతం చేసింది. అప్పటి వరకు పాశ్చాత్య గ్రంథాలయాలలో ప్రచలితంలో ఉన్న డ్యూయీ డెసిమల్ క్లాసిఫికేషన్ (డీడీసీ) విధానంలోని పరిమితులను గుర్తించిన రంగనాథన్, ఒక సౌలభ్యమైన, విశ్లేషణాత్మక వర్గీకరణ విధానాన్ని రూపొందించాలని నిర్ణయించారు. ఈ ఆలోచనే "కోలన్ వర్గీకరణ" (కోలన్ క్లాసిఫికేషన్) రూపకల్పనకు దారితీసింది.

**గ్రంథాలయ శాస్త్ర ఐదు సూత్రాలు:**
1931లో రంగనాథన్ తన అత్యంత ప్రసిద్ధ రచన "ది ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్" ని ప్రచురించారు. ఈ గ్రంథంలో ఆయన గ్రంథాలయ శాస్త్రానికి ఐదు సార్వత్రిక సూత్రాలను ప్రతిపాదించారు:
1."పుస్తకాలు ఉపయోగం కోసం" ("బుక్స్ ఆర్ ఫర్ యూజ్")
2. "ప్రతి పాఠకుడికీ ఆయన పుస్తకం" ("ఎవ్రీ రీడర్ హిస్ / హర్ బుక్ ")
3." ప్రతి పుస్తకానికీ చదవరి ఉంటాడు" ("ఎవ్రీ బుక్ ఇట్స్ రీడర్)
4."పాఠకుడి సమయాన్ని ఆదా చేయండి (సేవ్ ది టైమ్ ఆఫ్ ద రీడర్ )
5. "గ్రంథాలయం ఒక పెరుగుతున్న జీవి" (ది లైబ్రరీ ఈజ్ ఏ గ్రోయింగ్ ఆర్గానిక్)
ఈ సూత్రాలు గ్రంథాలయాలను నిర్వహించే విధానంలో, సేవలు అందించే తీరులో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చాయి. "పుస్తకాలు ఉపయోగం కోసం" అనే సూత్రం గ్రంథాలయాలు స్థిరమైన సంస్థలుగా కాక, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మారాలని నొక్కి చెప్పింది. ఈ సూత్రాలు ఆధునిక గ్రంథాలయ శాస్త్రంలో ఇప్పటికీ ప్రామాణికంగా కొనసాగుతున్నాయి.

**కోలన్ వర్గీకరణ విధానం:**
1933లో రంగనాథన్ "కోలన్ వర్గీకరణ" విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇది ఒక విశ్లేషణాత్మకసంశ్లేషణాత్మక (ఎనలిథికోసింథటిక్ ) వర్గీకరణ విధానం. ఇది జ్ఞానాన్ని అనేక కోణాల (ఫేసిట్స్) ఆధారంగా వర్గీకరిస్తుంది. ఈ విధానం "డ్యూయీ క్లారిఫికేషన్ " విధానంతో పోలిస్తే అధిక సౌలభ్యత, ఖచ్చితత్వం కలిగి ఉంటుంది. కోలన్ వర్గీకరణ గ్రంథాలయ విజ్ఞాన శాస్త్రంలో ఒక సాంకేతిక విప్లవంగా పరిగణించబడుతుంది. ఈ విధానం ఆధునిక సమాచార





నిర్వహణ వ్యవస్థలకు మార్గదర్శకంగా నిలిచింది.

**రంగనాథన్ రచనలు - విద్యాసంస్థలకు చేసిన సేవ:**

రంగనాథన్ 50కి పైగా గ్రంథాలు, 1,500కు పైగా వ్యాసాలు రచించారు. ఆయన ముఖ్య రచనలలో "ప్రొలేగోమెనా టు లైబ్రరీ క్లారిఫికేషన్", " క్లాసిఫైడ్ కేటలాగ్ కోడ్", " "లైబ్రరరీ అడ్మినిస్ట్రేషన్ "," రేఫరెన్స్ సర్వీస్" వంటివి అనేకం ఉన్నాయి. ఈ రచనలు గ్రంథాలయ నిర్వహణకు, సేవలు, వర్గీకరణ, సమాచార పునరుద్ధరణ వంటి అంశాలపై లోతైన అధ్యయనాన్ని అనుభవాలను అందిస్తాయి.

ఆయన 1924-1944 మధ్య మద్రాసు విశ్వవిద్యాలయంలోనూ, 1945-1954 మధ్య బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలోనూ, 1957-1961 మధ్య ఢిల్లీ విశ్వవిద్యాలయంలోనూ సేవలు అందించారు.
1965లో బెంగళూరులో "డాక్యుమెంటేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సెంటర్" (డీ.ఆర్.టీ.సీ.)ని స్థాపించారు, ఇది సమాచార విజ్ఞాన శాస్త్రంలో పరిశోధన, శిక్షణ కేంద్రంగా నిలిచింది.

**గౌరవాలు, పురస్కారాలు, గుర్తింపు:**
రంగనాథన్ తన రచనలకు, సేవలకు ఎన్నో గౌరవాలు, పురస్కారాలు అందుకున్నారు. 1957లో భారత ప్రభుత్వం ఆయనను "పద్మశ్రీ"తో సత్కరించింది. అమెరికన్ లైబ్రరీ అసోసియేషన్ ఆయనను "గౌరవ సభ్యుడి"గా ఎన్నుకుంది. ఆయన స్థాపించిన "ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్" గ్రంథాలయ ఉద్యమాన్ని బలోపేతం చేసింది. బ్రిటానికా ఎన్‌సైక్లోపీడియా, ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వంటి సమాచార సంస్థలు రంగనాథన్‌ను గ్రంథాలయ శాస్త్రంలో దిగ్గజంగా గుర్తించాయి.

**విశ్లేషణాత్మక పరిశీలన:**
రంగనాథన్ ఆలోచనలు గ్రంథాలయ శాస్త్రాన్ని ఒక సాంకేతిక, వినియోగదారునికేంద్రీకృత శాస్త్రంగా మార్చాయి. ఆయన సూత్రాలు డిజిటల్ యుగంలోనూ సందర్భోచితంగా ఉన్నాయి. ఉదాహరణకు, "పాఠకుడి సమయాన్ని ఆదా చేయండి" అనే సూత్రం ఆధునిక సెర్చ్ ఇంజన్లు, డిజిటల్ లైబ్రరీల రూపకల్పనకు మార్గదర్శకంగా నిలుస్తుంది. "కోలన్ వర్గీకరణ" విధానం ఆధునిక సమాచార నిర్వహణ వ్యవస్థలలో "మెటాడేటా, ఫేసెటెడ్ సెర్చ్" వంటి సాంకేతికతలకు మూలాధారంగా ఉంది.

రంగనాథన్ విద్యా సంస్థలకు అందించిన సేవలు భారతదేశంలో గ్రంథాలయ విద్యను బలోపేతం చేశాయి.డీ.ఆర్.టీ.సీ. స్థాపన ద్వారా ఆయన సమాచార విజ్ఞాన శాస్త్రంలో పరిశోధనను ప్రోత్సహించారు. ఆయన రచనలు విద్యార్థులకు, గ్రంథాలయ నిపుణులకు మార్గదర్శక గ్రంథాలుగా నిలిచాయి.

చివరిగా... ఎస్.ఆర్. రంగనాథన్ గ్రంథాలయ శాస్త్రంలో ఒక యుగకర్త. ఆయన "ఐదు సూత్రాలు"," కోలన్ వర్గీకరణ" రచనలు, విద్యా సేవలు ఆధునిక సమాచార వ్యవస్థలకు బలమైన పునాదులు వేశాయి. ఆయన ఆలోచనలు డిజిటల్ యుగంలోనూ సందర్భోచితంగా, స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. గ్రంథాలయాధ్యక్షుల దినోత్సవం సందర్భంగా రంగనాథన్ జీవితాన్ని,ఆయన సాధించిన విజయాలను స్మరించుకోవడం గ్రంథాలయ శాస్త్రం పట్ల ఆయన అంకితభావానికి నివాళి అర్పించడమే అవుతుంది. ఆయన దార్శనికత, ఆచరణాత్మక విధానాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

## "పాకిస్తాన్‌ను ఎవరూ నిందించడం లేదు".. కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్..

- **ఆపరేషన్ సిందూర్, దౌత్య బృందాల పర్యటనపై మణిశంకర్ అయ్యర్ విమర్శలు..**
- **పాకిస్తాన్‌ని ఏ దేశం కూడా పహల్గామ్ ఉగ్రదాడికి నిందించడం లేదు..**

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, పాకిస్తాన్ ఉగ్రవాద మద్దతు గురించి తెలియజేయడానికి వెళ్లిన భారత దౌత్య బృందాలపై కాంగ్రెస్ నేత మణి శంకర్ అయ్యర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా, కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌ని టార్గెట్ చేసుకున్నారు. భారత్ దౌత్య బృందాలు వెళ్లిన 33 దేశాల్లో ఏదీ కూడా పహల్గామ్ దాడికి పాకిస్తాన్‌ను నిందించలేదని అన్నారు.


"థరూర్, అతడి టీమ్ సందర్శించిన 33 దేశాల్లో ఏదీ పహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్తాన్‌ను నిందించలేదు. యూఎన్, అమెరికా కూడా పాకిస్తాన్ బాధ్యులుగా ప్రకటించలేదు" అని ఆయన అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి వెనక పాక్ ఉందని మనము మాత్రమే చెబుతున్నామని, ఎవరూ నమ్మడానికి సిద్ధంగా లేదరని, ఈ చర్యలో పాక్ ఏం చేసిందో ప్రజలను ఒప్పించే విధంగా ఎలాంటి ఆధారాలు మనం సమర్పించలేకపోయమని మణి శంకర్ అయ్యర్ అన్నారు.
శశిథరూర్, అతడి ఫ్రెండ్స్ కోరుకున్నంత కాలం తిరుగుతారు, కానీ ఇజ్రాయిల్ తప్ప పహల్గామ్ ఉగ్రదాడి వెనక పాకిస్తాన్ ఉందని ఎవరూ చెప్పలేదని, అందరూ ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నారు, తప్పితే ఎవరూ పాకిస్తాన్‌ని నిందించడానికి సిద్ధంగా లేరని ఆయన అన్నారు. "భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ట్రంప్ చాలాసార్లు పేర్కొన్నారు, కానీ మన ప్రభుత్వం ట్రంప్ అబద్ధం చెబుతున్నానని చెప్పడానికి సిద్ధంగా లేదు. ప్రభుత్వం నిజం మాట్లాడటానికి ధైర్యం చేయడం లేదు" అని ఆరోపించారు.

## ప్రపంచ దేశాల్లో తగ్గుతున్న క్రైస్తవ జనాభా.. భారత్‌లో మాత్రం భారీ పెరుగుదల..!

జనాభా పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద మతం క్రైస్తవ మతం. కానీ ప్రస్తుతం అది సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోని క్రైస్తవ మతాన్ని అనుసరించేవారు దూరమవుతున్నారు. ప్యూ రీసెర్చ్ సెంటర్ తాజా నివేదికలో ఈ సమాచారం వెల్లడైంది. గత దశాబ్దంలో ప్రపంచంలోని మరో నాలుగు దేశాలు క్రైస్తవ దేశం హోదాను కోల్పోయాయని ప్యూ రీసెర్చ్ విశ్లేషణలో తేలింది. అంటే ఒకప్పుడు క్రైస్తవ దేశాలుగా ఉన్న ఈ నాలుగు దేశాల్లో క్రైస్తవ జనాభా తగ్గింది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ప్రపంచంలో క్రైస్తవ్యం తగ్గుతుంటే భారత్‌లో మాత్రం గణనీయమైన పెరుగుదల కనిపించింది.

ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక ప్రకారం.. 2010 2020 మధ్య క్రైస్తవ జనాభా మైనారిటీగా మారిన దేశాలలో బ్రిటన్ కూడా ఉంది. ఒకప్పుడు చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్ రూపంలో క్రైస్తవ మతం జెండాను రెపరెపలాడించిన బ్రిటన్‌లో ఇప్పుడు క్రైస్తవ జనాభా 50 శాతం కంటే తక్కువకు తగ్గింది. ఇది కాకుండా.. ఫ్రాన్స్, ఆస్ట్రేలియాలో కూడా క్రైస్తవ జనాభా మైనారిటీగా మారింది. దక్షిణ అమెరికా దేశమైన ఉరుగ్వే కూడా ఈ జాబితాలో చేరింది. రెండు అమెరికా ఖండాల్లోనూ క్రైస్తవులు మైనారిటీలుగా ఉన్న ఏకైక దేశం ఉరుగ్వే. ఉరుగ్వేలో కేవలం 44 శాతం మంది మాత్రమే క్రైస్తవ మతంలో ఉన్నారు. 52% జనాభా ఏ మతాన్ని నమ్మరు. ఈ దేశాలలో క్రైస్తవ జనాభా తగ్గడానికి కారణం ప్రజలు మత సంప్రదాయాలకు దూరంగా ఉండటం. ప్యూ రీసెర్చ్ నివేదిక ప్రకారం.. లక్షలాది మంది క్రైస్తవ మతాన్ని విడిచిపెడుతున్నారు. అయితే, ఎక్కువ మంది వేరే మతంలోకి మారడం కంటే తమకు ఎలాంటి మతం లేదని స్పష్టం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ జనాభాలో క్షీణత ఉన్నప్పటికీ.. భారతదేశంలో మాత్రం క్రైస్తవ జనాభా వేగంగా పెరుగుతోంది.గత దశాబ్దంలో క్రైస్తవ జనాభా 23.40 లక్షలు పెరిగింది. 2010లో దేశంలో క్రైస్తవ జనాభా 287,20000, ఇది 2020 నాటికి 310,60,000కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా క్రైత్సవ జనాభా 28.8 శాతం. అయితే.. ఇస్లాం ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న మతం. 2010 - 2020 మధ్య ముస్లిం జనాభాలో భారీగా వృద్ధి కనిపించింది. ప్రపంచ జనాభాలో ముస్లింలు 25.6 శాతంగా ఉన్నారు. అంటే ప్రపంచ జనాభాలో నాలుగో వంతు ముస్లింలే ఉన్నారు. 2010 సంవత్సరంలో ఇది 23.9 శాతంగా ఉండేది. గత దశాబ్దంలో 34.6 కోట్లు పెరిగింది.






## చింతకుంట మునుస్వామి రమేష్ (సీ.ఎం.రమేష్) వ్యాఖ్యలతో అయోమయంలో కమ్మ వారు (సంఘాలు)

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
గత వారం కిందట బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక సమావేశంలో సీఎం రమేష్ ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి 16 వందల కోట్ల పనులు సీఎం రమేష్ కు ఇచ్చినట్లు ఆయన విమర్శనాత్మకమైన ఆరోపణ చేసిండు. కానీ సీఎం రమేష్ మాట్లాడాల్సింది కేటీఆర్ మాట్లాడిన అంశంపై మాత్రమే ఆయన కౌంటర్ ఇవ్వాల్సి ఉంది కానీ ఆయన ఈ సందర్భంగా కమ్మ కులాన్ని అవమాన పరచే విధంగా కేటీఆర్ ఎప్పుడో కమ్మ వారిని నా కొడుకులు అని తిట్టినట్లు ఇప్పుడు చెప్పుకు వచ్చాడు. అంటే అసలు విషయం మీద మాట్లాడకుండా కమ్మ కులాన్ని ఎందుకు సీఎం రమేష్ టార్గెట్ చేయాల్సి వచ్చింది? ఇది అర్థం కాని సంఘాల వాళ్ళు సీఎం రమేష్ ను నిలేయకుండా, కేటీఆర్ ను టార్గెట్ చేయటం ఏమిటి? ఇందులో ఎలాంటి రాజకీయ అవసరాలు ఉన్నాయో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది, లేకుంటే ఇదే అయోమయం లో కొట్టుమిటాడాల్సిందే?
ఇక్కడ రాజకీయ పార్టీలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం తిట్టుకోవడం సహజమే కానీ మధ్యలో కులాల ప్రస్తావన ఎందుకు వస్తుంది? ఎప్పుడైనా ఆలోచన చేశామా? సీఎం రమేష్ కేటీఆర్ ను డైరెక్ట్ గా కౌంటర్ ఇవ్వలేక మధ్యలో కమ్మ కుల ప్రస్తావన తెచ్చి కమ్మ వాళ్ళను రెచ్చగొట్టి బిఆర్ఎస్ కు వారిని దూరం చేయాలనే కుట్ర ఉందనేది ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.. నిజంగా కేటీఆర్ కమ్మ వాళ్లని దుర్భాషలాడి ఉంటే మరి ఆనాడు ఎందుకు మూసుకొని ఉన్నట్లు? ఇప్పుడే ఎందుకు గుర్తుకు వచ్చింది ? దీనిపై జెట్టి కుసుమకుమార్ మాట్లాడుతూ సీఎం రమేష్ ముందు కేటీఆర్ మాట్లాడిన అంశంపై సాక్ష్యాలను చూపెట్టాలని, దీనిపై కేటీఆర్ కూడా స్పందించాలని అన్నారు. జెట్టి అవగాహనతో మాట్లాడినట్లు ఉంది. నిజమే ఒకరకంగా ముందు సీఎం రమేష్ ఆధారాలు చూపెట్టాలి ఆతరువాత ఆ ఆధారాలు నిజమైతే అప్పుడు కేటీఆర్ ను హైదరాబాద్ నడి రోడ్డుపై నిలబెట్టవచ్చు. అది వదిలేసి కొంతమంది సంఘాల పేరుతో అవగాహన లేకుండా ప్రెస్ మీట్ లు పెట్టి ఆవేశ పడటం సరైంది కాదేమో? జెట్టి కుసుమకుమార్ లాగా అవగాహనతో మాట్లాడాల్సింది! ముందు సీఎం రమేష్ ను నిలేయకుండా ఎన్ని మాట్లాడినా వృదా ప్రాయేసే! అసలు దీనిపై మాట్లాడకుండా ఉండటమే మంచిదేమో? ఎందుకంటే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల కోసం కమ్మ వారిని బిఆర్ఎస్ నుండి లేక ఆ పార్టీ కి వ్యతిరేకంగా మార్చటం కోసం బీజేపీ ఆటలో సీఎం రమేష్ ఆడుతున్న ఒక రాజకీయ క్రీడ గానే మనకు అరథం కావాలి.. ఏదైనా ఆధారాలు లేకుండా ఎవర్ని మనం ముందుగా విమర్శ చేయటం సర్దింది కాదు.. ఈ ఎపిసోడ్ లో సీఎం రమేష్ ను ఆదారాలకోసం కమ్మ వారు గట్టిగా ప్రశ్నించి నిలేయాల్సిన అవసరం ఉంది.

## శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ నూతన కమిటీ నీ అభినందించిన పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించి , అభినందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.... పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ సహా ఇతర ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై సుదీర్ఘంగా పీఏసీ చైర్మన్ గాంధీ తో చర్చించారు.

పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... స్నేహపూర్వకంగా స్పందించి, నూతనంగా నియమితమైన అసోసియేషన్ కార్యవర్గానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియచేస్తున్నాను తెలియచేసారు.

అదేవిధంగా నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు శాయశక్తులా కృషి చేస్తానని , మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పారిష్కారం అయ్యేలే తన వంతు కృషి చేస్తానని , నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు - అధ్యక్షుడు ఏ.ఆర్. పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, ఖజాంచి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వీరితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అసోసియేషన్ నాయకులు పి. అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, గాయం భీష్మా రెడ్డి, బరుసు వెంకటేశ్వరరావు, బందా నరేంద్రబాబు, ఎన్.ఎస్. రావు, ఏ.బీ.ఎన్ శ్రీనివాసరావు శ్రీనివాస్ శంకర్ , డి. విజయ్ కుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.





## ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యం..

- **షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
- **166 మంది మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కిట్లను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే**
- **రూ.40 లక్షలతో మల్లికార్జున కాలనీ పార్కు అభివృద్ధికి శంకుస్థాపన**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలలో భాగంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో 166 మంది మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కిట్టులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లిశంకర్. అనంతరం 9వార్డులో 40 లక్షల రూపాయలతో మల్లికార్జున్ కాలనీ లో పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ప్రతి కాలనీ అభివృద్ధే మా ధ్యేయం. ప్రజలకు మౌలిక సదుపాయాలు, శుభ్రత, మంచినీటి సరఫరా, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి అంశాల్లో ఎటువంటి లోటు పాటులుండకుండా చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల నాటికి అన్ని వార్డు లో అభివృద్ధి పూర్తయ్యేలా కార్యచరణ రూపొందించాం" ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ తెలిపారు. దసరా పండుగ పురస్కరించుకొని ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులకు 2500 బోనస్ ప్రకటన చేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్,వెంకట్ రాం రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, అందే మోహన్ ముదిరాజ్,శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్,ఖదీర్, వాసు, నల్లమోని శ్రీధర్, అర్జున్ లక్షన్, బాల గంగాధర్ తిలక్,కొప్పునూరి ప్రవీణ్,సాయి వంశీ, జయ ప్రకాష్,శ్రీశైలం గౌడ్,రాజేష్ గౌడ్,మాధువలు యాదవ్,దిలీప్,గణేష్ రాథోడ్,శ్రీనివాస్, జగన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజేష్ ముదిరాజ్, ప్రదీప్ ముదిరాజ్, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## చందానగర్ డివిజన్ పరిధిలో మరమ్మత్తు పునరుద్ధరణ పనులను జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ మరియు శాంతి నగర్ కాలనీల మధ్య గల STP లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికై చేపడుతున్న మరమ్మత్తు పునరుద్ధరణ పనులను జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... దీప్తి శ్రీ నగర్ మరియు శాంతి నగర్ కాలనీల మధ్య గల STP లైన్ లో తలెత్తిన సమస్యను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నాం అని, STP లైన్ లో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలియచేసారు. STP లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకోపోవడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని, STP ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని , దీనికి శాశ్వత పరిష్కారంగా STP లైన్ పునరుద్ధరించి, త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని, మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,సూపర్ సక్కర్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని , అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని జలమండలి అధికారులకు తెలియచేసారు.

కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని,ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానాని, ప్రతి కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప మరియు నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వంద కోట్ల వ్యయంతో వెంకటేశ్వర స్వామి దేవాలయం పునరాభివృద్ధి

- **త్వరలోనే పనులు ప్రారంభం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్.**

**జర్నలిస్ట్ డైరీ కోడంగల్ ఆగస్టు 2:-**
వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో శనివారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావ్,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ధార్మిక సలహాదారులు గోవింద్ హరిలతో కలిసి దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ కోడంగల్ లో పర్యటించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ కొడంగల్ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆగమశాస్త్రం ప్రకారం ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో తిరుపతి తరహాలో ఆగమ శాస్త్రం ప్రకారం దేవాలయ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం,కోనేరు అభివృద్ధి, ప్రసాదం కౌంటర్ల ఏర్పాటు తదితర పనులను చేపట్టి త్వరలో పనులు పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ అధికారులతో కలిసి దేవాలయ పునరాభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికి ఇండ్ల స్థలాలను కేటాయించిన లేఅవుట్ చేసిన ప్రాంతం, గోశాల,కోనేరును సందర్శించారు.పర్యటనలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవాలయన్ని సందర్శించుకున్న క్రమంలో వేద పండితులు ప్రిన్సిపల్ సెక్రెటరీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా దేవాలయ నిర్మాణంతో పాటు వివిధ సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి వాస్తు శిల్పి సత్యనారాయణ మూర్తి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,తహసిల్దార్ విజయ కుమార్,మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, దేవాలయ ఇ.ఓ.రాజెందర్ రెడ్డి లుపాల్గొన్నారు.





## ప్రమాదవశత్తు ఇల్లు దగ్ధం భారీగా ఆస్తి నష్టం

- **ప్రభుత్వం ఆదుకోవాలి బాధితుడు ఎర్రవిల్ల అనంతప్ప విన్నపం**

**జర్నలిస్ట్ డైరీ కోడంగల్ ఆగష్టు 2:-**
వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో శనివారం కావడంతో ఇంట్లో దేవునికి దీపం పెట్టి ఇల్లు తాళం వేసి పొలం పనుల నిమిత్తం వ్యవసాయ పొలానికి వెళ్లగా ఇంట్లో ఉన్న దీపం కారణంగా ప్రమాదవశత్తు ఇల్లు అంటుకున్నట్లు తెలుస్తోంది చుట్టుపక్కల ఉన్న స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో నుండి ఎగిసిపడుతున్న మంటలను గమనించి ఇంటి యజమాని ఎర్రవిల్ల అనంతప్పకు సమాచారం ఇచ్చి వెంటనే మంటలు ఆర్పడం జరిగిందని . తెలిపారు ప్రమాదంలో విలువైన పత్రాలు బంగారు నగలు రెండు లక్షల 50వేల రూపాయలు కాలిపోవడం జరిగింది అని బాధితుడు కన్నీరుపర్యంతం అయ్యారు.రెక్కఆడితే కానీ డొక్కానిండని నిరుపేద కుటుంబం రూపాయి రూపాయి కుడపెట్టిన డబ్బులు ప్రమాదములో కాలీ బూడిద అయినవి అని తమని ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు ఈ విషయాన్ని తెలుసుకున్న దౌల్తాబాద్ తహసీల్దార్ గాయత్రి ,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, స్థానిక ఎస్సై బంగారు రాజు, లకు ఆదేశాలు ఇవ్వడంతో పంచనామా చేసి నివేదికను తాసిల్దార్ అందించడం జరిగింది



## ఢిల్లీకి 500 సార్లు వెళ్తాం..

- **మీకు ఎందుకు బాధ**
- **ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రయాణం**
- **ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**
ప్రజల సమస్యలు పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం అవసరమైతే 500 సార్లు ఢిల్లీకి వెళ్తారని, ఇందులో తప్పేమున్నదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. బీఆర్ ఎస్ నాయకులు ఢిల్లీ వెళ్లడం ఏదో తప్పు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కేటీఆర్ లాగా దొంగతనంగా ఢిల్లీకి పోయే పద్ధతి రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. హైదరాబాదులో పుట్టిన బీఆర్ ఎస్ పార్టీ , దొంగ సాటుగా ఢిల్లీ పోయి మోడీని,అమిత్ షా, సీఎం రమేష్ ను కలిసి విలీనం చేయాలని కుట్రలు పన్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ తరహాలో వ్యవహరించడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ సమాజం కోసం రేవంత్ రెడ్డి ఎన్ని సార్లైనా ఢిల్లీకి వెళ్తారని, ఇందులో ఎలాంటి తప్పు లేదన్నారు. నీళ్లు, నిధులు నియామకాలను తన కుటుంబానికి మలుచుకున్న కేసీఆర్ కుటుంబానికి శ్రీనివాస్ గౌడ్ వత్తాసు పలుకుతున్నాడన్నారు. బనకచర్ల సంతకాల సమయంలో శ్రీనివాస్ గౌడ్ మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. గోదావరి మీద కాళేశ్వరం కట్టి నిధులను దోచుకున్నప్పుడు శ్రీనివాస్ కూడా మాట్లాడలేదన్నారు. రామచంద్ర రావు స్టేట్మెంట్లు తన అజ్ఞానాన్ని తానే చెప్పుకుంటట్లుగా కనిపిస్తుందన్నారు. గోదావరి, కృష్ణ నది జల జగడాల శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాన్ని అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 02 (జర్నలిస్ట్ డైరీ) :**
కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీ కి చెందిన చెన్నూరి నవీన్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి CMRF LOC ద్వారా మంజూరైన 2,80,000/రెండు లక్షల ఎనభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన CMRF LOC మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.



ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బె స్టాస్ కాలనీ కి చెందిన చెన్నూరి నవీన్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి CMRF LOC ద్వారా మంజూరైన 2,80,000/ రెండు లక్షల ఎనభై వేల రూపాయలుగా మంజూరి అయినవి అని తెలియచేసారు.

ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదే విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు విఠల్, గోపాల్, లింగం ,సత్యనారాయణ, దర్శన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌పై తీవ్రంగా మండిపడిన హోంమంత్రి వంగలపూడి అనిత


- **జగన్‌కు కేజీకి, టన్నుకు తేడా తెలియదని ఎద్దేవా**
- **మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శ**
- **రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని హితవు**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల వద్దకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

శనివారం గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవపీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవు పలికారు. రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, రీసర్వేలో రైతుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.



## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ: బాలకృష్ణ

- **ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి**
- **ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు**
- **21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వర రావు శనివారం పరిశీలించారు.

ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు.

**జాతీయ అవార్డు రావడంపై సంతోషం**

మహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు రావడంపై బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

## కొడుకు పీటీఎంకు హాజరైన మంత్రి లోకేశ్

- **కుమారుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లిన మంత్రి లోకేశ్**
- **పాఠశాలలో నిర్వహించిన పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి**
- **అర్ధాంగి బ్రాహ్మణితో కలిసి వెళ్లిన ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకున్న లోకేశ్**
- **ఇలాంటి క్షణాలు చాలా ప్రత్యేకమని వ్యాఖ్య**



**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు నారా దేవాంశ్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లారు. పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) హాజరయ్యారు. అర్ధాంగి బ్రాహ్మణితో కలిసి వెళ్లిన ఫొటోను ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా షేర్ చేశారు. తన అధికారిక విధులకు విరామం ఇచ్చి మరీ తన కుమారుడి పాఠశాలకు వెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. ఒక తండ్రిగా తన బాధ్యతను నిర్వర్తించడంతో పాటు, విద్యలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చాటిచెప్పడానికే తాను ఈ సమావేశానికి హాజరైనట్లు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు.
"ప్రజా జీవితంలో తీరిక లేకుండా ఉన్న సమయంలో.. ఇలాంటి క్షణాలు చాలా ప్రత్యేకం. దేవాంశ్ నువ్వు చెప్పే ముచ్చట్లు తండ్రిగా సంతోషాన్నిస్తాయి. నిన్ను చూసి గర్వపడుతున్నా" అని లోకేశ్ ట్వీట్ చేశారు.

# ఇక్కడ ఉంది సీబీఎన్..

# వైఎస్ జగన్‌కు వార్నింగ్ ఇచ్చిన సీఎం!

- **అతను పశువువా, మనిషా**
- **లేపేస్తే చూడడానికి ఇక్కడ ఉంది సీబీఎన్**
- **నేరస్తులు రాజకీయ ముసుగులో వస్తున్నారు**
- **ముసుగులు తొలగించాల్సిన అవసరం ఉంది**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**



కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యక్తిగత జీవితాన్ని ఒక మాజీ ఎమ్మెల్యే విమర్శించాడని.. ఇంతకీ అతను పశువువా, మనిషా అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తానైతే మరోసారి అలాంటివి జరగకుండా చూడాలని మందలించేవాడినని, కానీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆ మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించాడని సీఎం మండిపడ్డారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ప్రసన్న నివాసంపై దాడి చేశారు. తాజాగా ప్రసన్నను జగన్ పరామర్శించారు. ఈ నేపథ్యంలోనే సీఎం ఫైర్ అయ్యారు. అలానే వైఎస్ జగన్‌కు సీఎం వార్నింగ్ ఇచ్చారు. లేపేస్తే చూడడానికి ఇక్కడ ఉంది సీబీఎన్ అని పేర్కొన్నారు.

ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. అమెరికా పెంచిన టారిఫ్ వలన ఆక్వా రైతులకు ఇబ్బంది. దీనిపై ఆక్వా రైతులతో చర్చించి పరిష్కరిస్తాం. రాష్ట్రంలో 1000 టీఎంసీల నీటితో రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేయడానికి నదులు అనుసంధానం చేస్తాం. గత ప్రభుత్వంలో ఉచిత బీమా చేయకుండా నాశనం చేశారు. ఉచిత బీమా ప్రవేశపెట్టిన పార్టీ ఎన్డీఏ. గత ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లు కూడా రిపేరు చేయలేదు. గుండ్లకమ్మ గేట్లు పెట్టడంతో పాటు నీళ్లు నిల్వ చేశాం. 9596లో వెలుగొండ నేనే ప్రారంభించా. వెలుగొండ పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానిది. సమైక్యాంధ్రప్రదేశ్లో తొమ్మిదేళ్లు సీఎంగా పనిచేశా. ఎవరికి ఆ అవకాశం రాలేదు. నేను చేసిన అభివృద్ధి వలన హైదరాబాద్ దేశానికి తలమానికం అయ్యింది. హైదరాబాద్ కంటే మిన్నగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను అభివృద్ధి చేస్తాం. 2047 కి భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రానికి చిరునామాగా ఏపీని తయారు చెయ్యాలి' అని అన్నారు.
'అమరావతి ఆడబిడ్డలని బ్రోతల్స్‌గా సాక్షిలో చిత్రీకరించారు. వైఎస్ జగన్ పొదిలి వచ్చిన సమయంలో ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని అడిగారు. ఆడబిడ్డలపై దౌర్జన్యం చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యక్తిగత జీవితాన్ని ఒక మాజీ ఎమ్మెల్యే విమర్శించాడు. అతను పశువువా, మనిషా. నేనైతే మరోసారి అలాంటివి జరగకుండా చూడాలని మందలించేవాడిని. కానీ జగన్ ఆ మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్ళి పరామర్శించాడు. అవసరమైతే ఇళ్లల్లోకి వెళ్లి టీడీపీ వాళ్ళని లేపేస్తామని జగన్ అన్నాడు. నేను ఒకసారి ఏమారితే నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో రాశారు. గుంటూరులో జగన్ కారు కింద కార్యకర్తల పడితే చికిత్స చేయకుండా పక్కన పడేశారు. బంగారుపాళ్యంలో వైసీపీ మనుష్యులతో ధర లేదని విన్యాసం చేశారు. నెల్లూరులో జనం లేరని బంగారుపాళ్యాం వీడియోలు పెట్టారు. జగన్ రెడ్డిని చూసి గొడ్డలి వేట్లు, బూతుల పంచాంగం, రప్పారప్పా నేర్చుకుంటున్నారు. జగన్ లేపేస్తే చూడడానికి ఇక్కడ ఉండేది సీబీఎన్. గతంలో తీవ్ర వాదులు, ముఠా నాయకులపై పోరాడా. ఇప్పుడు ఇలాంటి నేరస్తులు రాజకీయ ముసుగులో వస్తున్నారు. ఆ ముసుగులు తొలగించాల్సిన అవసరం ఉంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## రైతుల ఖాతాల్లోకి రూ.7000: 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం!

- **'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు**
- **రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ**
- **ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల**
- **ప్రకాశం జిల్లా, దర్శి మండలం వీరాయపాలెంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం**
- **వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి**
- **ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ప్రకటన**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు.

ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు.
రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

## వైకాపా ప్రభుత్వం బకాయిపెట్టిన రూ.1,674 కోట్లు చెల్లించాం: మంత్రి పార్థసారథి

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాతా సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20వేలు అందిస్తామన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె మార్కెట్ యార్డులో మరో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఆయన 'అన్నదాతా సుఖీభవ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపల్లె నియోజకవర్గంలో 28 వేల మంది రైతులకు రూ.15 కోట్లు అందిస్తున్నామన్నారు. ''గత ప్రభుత్వ హయాంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు రోడ్డెక్కారు. కూటమి ప్రభుత్వం 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తోంది. గత వైకాపా ప్రభుత్వం బకాయిపెట్టిన రూ.1,674 కోట్లు కూడా చెల్లించాం. ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం'' అని పార్థసారథి వివరించారు.

**అప్పుల బాధ నుంచి ఉపశమనం పొందేందుకే: మంత్రి శుభాష్**

మరోవైపు రైతులు అప్పుల బాధ నుంచి ఉపశమనం పొందేందుకే అన్నదాతా సుఖీభవ పథకాన్ని తీసుకొచ్చినట్లు మంత్రి శుభాష్ వివరించారు. కృష్ణా జిల్లా కంకిపాడు మార్కెట్ యార్డులో నిర్వహించిన అన్నదాతా సుఖీభవ మొదటి విడత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైతే రాజు అనే నినాదాన్ని కూటమి ప్రభుత్వం ఈ పథకం ద్వారా బలపరుస్తుందన్నారు.


## ఆధారాలు దొరకగానే బిగ్ బాస్ అరెస్ట్..! లిక్కర్ స్కామ్‌పై కేంద్ర మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- **ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసు..**
- **ఏం ఆధారాలు లేకుండా ఎంపీని అరెస్టు చేయరు కదా..?..**
- **బిగ్ బాస్ ను కూడా ఆధారాలు దొరకగానే అరెస్ట్ చేస్తారు..**
- **కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆసక్తికర వ్యాఖ్యలు..**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కామ్ కేసు సంచలనంగా మారింది.. ఇప్పటికే కీలక వ్యాఖ్యలు అరెస్ట్ కాగా.. ఈ కేసులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా అరెస్ట్ అవుతారనే ప్రచారం జరుగుతోంది.. అయితే, దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసు.. ఏం ఆధారాలు లేకుండా ఎంపీని అరెస్టు చేయరన్నారు.. అయితే, బిగ్ బాస్ ను కూడా ఆధారాలు దొరకగానే అరెస్ట్ చేస్తారని పేర్కొన్నారు.. ఈ స్కామ్ లో సిట్ అన్ని ఆధారాలు సేకరిస్తుందని వెల్లడించారు పెమ్మసాని..

ఇక, సూపర్ సిక్స్ తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు యాభై వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు పెమ్మసాని చంద్రశేఖర్.. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఫించన్ పెంచడానికే ఐదేళ్లు పట్టింది.. గత ప్రభుత్వం రైతు భరోసా పదమూడు వేలే ఇచ్చింది. మేము ఇరవై వేలు ఇస్తామని చెప్పాం. కేంద్రంతో కలిపి మూడు విడతల్లో ఇస్తున్నాం అన్నారు... ఇక హామీలు అమలు చేయలేదని విమర్శిస్తున్నారు.. ఏం అమలు చేయలేదు.. ఎక్కడో చెప్పండి అంటూ నిలదీశారు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.



## లోక నాయకుడు కమల్ హాసన్.. లోక మాయకుడు చంద్రబాబు..!

- **సీఎం చంద్రబాబుపై గుడివాడ అమర్నాథ్ సెటైర్లు..**
- **చంద్రబాబు.. కమల్ హాసన్‌ను మించిపోయారు..**
- **లోక నాయకుడు కమల్ హాసన్ అయితే..**
- **లోక మాయకుడు చంద్రబాబు..**
- **బాబు ఏక్ నెంబర్.. బేటా దస్ నెంబర్..**

**జర్నలిస్ట్ డైరీ, ఆంధ్రప్రదేశ్:**

సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.. విశాఖలో మీడియాతో మాట్లాడిన ఆయన.. చంద్రబాబు నాయుడు.. కమల్ హాసన్‌ను మించిపోయారని సెటైర్లు వేశారు.. లోక నాయకుడు కమల్ హాసన్ అయితే.. లోక మాయకుడు చంద్రబాబు అని.. దశవతారాలు చంద్రబాబు.. బాబు ఏక్ నెంబర్, బేటా దస్ నెంబర్ అంటూ.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌పై హాట్ కామెంట్లు చేశారు.. ఇక, మామను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు సీఎం అయ్యారు అంటూ మరోసారి దుయ్యబట్టారు అమర్నాథ్..
గత రెండు రోజులుగా చంద్రబాబు, లోకేష్ లు.. వైఎస్ జగన్ పై, వైసీపీపై పడి ఏడుస్తున్నారు.. సింగపూర్ వెళ్లి సాధించింది ఏం లేక.. ఇక్కడ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తేలిక జగన్ పై పడిపోతున్నారని విమర్శంచారు గుడివాడ అమర్నాథ్.. మంత్రి లోకేష్ బరువు తగ్గాడు తప్ప బుద్ధి పెరగలేదన్న ఆయన.. బాబుని మించి అబద్ధాల కోరులా తయారయ్యాడు లోకేష్ అని మండిపడ్డారు.. సింగపూర్ లో ఎవరో ఈమెయిల్ ద్వారా కంప్లైంట్ పెట్టారట.. తీరా ఆ కంప్లైంట్ ఎవరు పెట్టారు అంటే టీడీపీ సానుభూతి పరుడే పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.. ఇవన్నీ కూడా వైసీపీ ఖాతాలో వేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు..

ఇక, 1995 నుంచి చంద్రబాబుకి సంబంధాలు ఉన్నాయని ఇప్పుడు లోకేష్ చేస్తున్నారు.. మేం ఎప్పుడూ అదే చెప్తున్నాం.. సింగపూర్‌లో బాబు సంబంధాలు ఏంటో అందరికీ తెలుసు అన్నారు అమర్నాథ్.. అక్కడ పెట్టుబడులు తేవడానికి కాదు ఇక్కడ దోచుకుంది అక్కడ దాచుకోవడమే.. అందుకే 58 సార్లు సింగపూర్ వెళ్లారు చంద్రబాబు. సింగపూర్ లో ఈశ్వరన్ వీరికి బిజినెస్ పార్టనర్ కాదా?! అని నిలదీశారు.. ఈ పదిహేను నెలల్లో ఏం సాధించారు?! ప్రజలకు చెప్పండి, బహిరంగంగా చర్చించండి. అదానీ డేటా సెంటర్ గురించి గొప్పలు చెప్పుకుంటున్నావు చంద్రబాబు.. అది రావడానికి కారణం వైసీపీ కాదా?! అని ప్రశ్నించారు.. మేం చేసిన పనులకు నీ గొప్పలుగా చెప్పుకుంటున్నావు.. 974 సముద్ర తీరం ఉంది.. ఈ తీరాన్ని వినియగించోవాలని, అభివృద్ధి చేయాలన్న ఆలోచన మీకు వచ్చిందా?! అని ఫైర్ అయ్యారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్..

# యశస్వి జైస్వాల్ అద్భుత శతకం



- సెంచరీ అనంతరం తనదైన శైలిలో జైస్వాల్ సెలెబ్రేషన్స్
- గ్యాలరీ వైపు చూస్తూ ముద్దుల వర్షం

ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదవ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుత శతకం బాదాడు. అట్కిన్సన్ వేసిన 51 ఓవర్‌లో రెండో బంతికి సింగిల్ తీసి సెంచరీ మార్క్ అందుకున్నాడు. 127 బంతుల్లో 11 ఫోర్లు 2 సిక్సర్లతో శతకం పూర్తి చేసుకున్నాడు. జైస్వాల్‌కు ఇది టెస్టులో 6వ టెస్ట్ సెంచరీ కాగా.. ఇంగ్లండ్‌పై నాలుగో శతకం. సెంచరీ అనంతరం జైస్వాల్ చేసుకున్న సంబరాలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.
సెంచరీ అనంతరం యశస్వి జైస్వాల్ తనదైన శైలిలో సెలెబ్రేషన్స్ చేసుకున్నాడు. గాల్లోకి ఎగిరి పంచ్ ఇచ్చాడు. ఆపై గ్యాలరీ వైపు చూస్తూ.. ముద్దుల వర్షం కురిపించాడు. అంతేకాదు లవ్ సింబల్ కూడా చూపించాడు. గతంలోనూ జైస్వాల్ ఇలానే సెలెబ్రేషన్స్ చేసుకునా.. ఈ సారి లవ్ సింబల్ చూపించడం నెట్టింట చర్చనీయాంశమైంది. 'జైస్వాల్ ఏంటి కథ', 'జైస్వాల్ ఆ ముద్దులు ఎవరికి' అంటూ ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి ఈ మ్యాచ్ చూడ్డానికి యశస్వి తల్లిదండ్రులు ఓవల్ మైదానంకు వచ్చారు. వారి కోసమే సెలెబ్రేషన్స్ చేసుకున్నాడు. అంతేకాదు తన సెంచరీని స్టేడియంకు వచ్చిన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకు అంకితం ఇచ్చాడు.
రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 164 బంతుల్లో 118 రన్స్ చేసి అవుట్ అయ్యాడు. అతడి ఇన్నింగ్స్‌లో 14 ఫోర్లు 2 సిక్సర్లు ఉన్నాయి. ప్రస్తుతం భారత్ 84 ఓవర్లలో 9 వికెట్స్ కోల్పోయి 357 రన్స్ చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ (0), వాషింగ్టన్ సుందర్ (17) క్రీజులో ఉన్నారు. భారత్ ఆధిక్యం 341కు చేరుకుంది. సుందర్ మరిన్ని రన్స్ చేస్తే.. భారత్ గెలుపుపై ఆశలు రెట్టింపవుతాయి. సిరీస్ ఫలితం టీమిండియా బౌలర్లపై ఆధారపడి ఉంది.

# ప్రత్యర్థికి లీడ్ ఇచ్చినా.. ఓవల్‌లో గెలవొచ్చు.. ఇదీ హిస్టరీ!


ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా ఐదో టెస్టు ఆడుతోంది. ఇప్పటికే 21 ఆధిక్యంలో కొనసాగుతోన్న ఆతిథ్య జట్టు.. ఇప్పుడు ఆఖరి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ 23 పరుగుల స్వల్ప లీడ్ సాధించింది. దీంతో మరోసారి టీమ్‌ఇండియాకు ఏదైనా ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందా? అనే అనుమానం అభిమానుల్లో నెలకొంది. అయితే, అంత కంగారుపడాల్సిన అవసరమే లేదని గత చరిత్ర చెబుతోంది. ఓవల్‌లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఇచ్చినా సరే.. గెలిచిన దాఖలాలు చాలా ఉన్నాయనేది వాటి సారాంశం. అలా భారత్ కూడా రెండుసార్లు ఇంగ్లాండ్‌పై గెలిచింది.

1971లో భారత్‌తో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 71 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కించుకుంది. రెండో ఇన్నింగ్స్‌లో 101 పరుగులకే ఆ జట్టు కుప్పకూలింది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 173 పరుగుల టార్గెట్‌ను ఆరు వికెట్లను కోల్పోయి ఛేదించి విజయం సాధించింది.
ఇంగ్లాండ్‌తో 2021 ఆగస్ట్ సెప్టెంబర్‌లో భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడింది. ఇక్కడా రెండు మ్యాచుల్లో ఆధిక్యం కోల్పోయి కూడా టీమ్‌ఇండియా గెలిచింది. అదీనూ భారీ టార్గెట్‌ను నిర్దేశించి మరీ ఇంగ్లాండ్‌ను కుదేలు చేయడం గమనార్హం. ఇందులో ఓవల్ మైదానంలో ఆడిన మ్యాచ్ కూడా ఉంది.
సెప్టెంబర్ 2021లో కెన్నింగ్‌టన్ మైదానంలో ఇంగ్లాండ్ భారత్‌ల మధ్య నాలుగో టెస్టు జరిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 191 పరుగులకు ఆలౌటైంది. అనంతరం ఇంగ్లాండ్ 290 పరుగులు చేసి 99 రన్స్ లీడ్ సాధించింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా ఏకంగా 466 పరుగులు




చేసింది. దీంతో 368 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 210 పరుగులకే కుప్పకూలింది. భారత్ 157 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

# భారత్ లో పర్యటించనున్న ఫుట్ బాల్ దిగ్గజం..



ప్రస్తుత ఫుట్‌బాల్ దిగ్గజాలలో ఒకరైన లియోనెల్ మెస్సీ దాదాపు దశాబ్దం తర్వాత భారత్‌కు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సమాచారం. కానీ, అధికారికంగా మెస్సీ నుంచి అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ఎప్పుడైనా తన సోషల్ మీడియా వేదికగా అధికారిక ప్రకటన రానుందని సమాచారం.
ఈ టూర్‌లో కొల్కతా, అహ్మదాబాద్, ముంబయి, ఢిల్లీ నగరాలు భాగంగా ఉండనున్నాయి. అతని పర్యటన చివర్లో ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ కూడా షెడ్యూల్‌లో ఉంది. అయితే, భారత్ లో ఫుట్ □బాల్ కు పేరుగాంచిన కేరళలో స్టాప్ లేదని సమాచారం. ఇకపోతే, మెస్సీ భారత టూర్‌లో తొలి అడుగు కోల్కతాలో పడనుంది. డిసెంబర్ 12 రాత్రి 10 గంటల ప్రాంతంలో చేరనున్న మెస్సీ, అక్కడ రెండు రోజుల పాటు ఉండనున్నారు. ఇది అతని టూర్‌లో అతి పెద్ద స్టాప్.

ఇక డిసెంబర్ 13న కోల్‌కతాలో ఉదయం 9 గంటలకు మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్ లో పాల్గొననున్నారు. ఆ తర్వాత లేక్ టౌన్ శ్రీభూమి, VIP రోడ్ వద్ద 70 అడుగుల మెస్సీ విగ్రహాన్ని ఆవిష్కరణ చేపట్టనున్నారు. ప్రపంచంలో ఇదే అతిపెద్ద మెస్సీ విగ్రహం అవుతుందని నిర్వాహకుల అంచనా. ఆ తర్వాత మధ్యాహ్నం 12 - 1:30 మధ్య ఈడెన్ గార్డెన్స్‌లో సౌరవ్ గంగూలీ, లీండర్ పేస్, జాన్ అబ్రహాం, బైచుంగ్ భూటియా తదితరులతో మెస్సీ 7ఏసైడ్ మినీ గేమ్‌లో పాల్గొంటాడు. ఈ మ్యాచ్ కు మొత్తం 68,000 సీట్లు అందుబాటులోకి వస్తాయి. ఈ మ్యాచ్ వీక్షించాలంటే టికెట్ ధరలు రూ.3,500 పైగా ఉండే అవకాశం ఉంది. ఇక మ్యాచ్ అనంతరం పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మెస్సీకి సత్కారం చేయనున్నారని సమాచారం.

ఆ తర్వాత ఆయన అహ్మదాబాద్, ముంబయి నగరాలలో జరిగే ఫుట్ □బాల్ మ్యాచ్ లలో ఆడనున్నారు. ఇక ముంబై ఈవెంట్ లో ఇండియన్ ఫుట్‌బాల్ జట్టు సభ్యులు (సునీల్ ఛేత్రి తదితరులు)తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు సమాచారం. ఇక చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కానున్నారు. ఇక "కేరళలో ఎలాంటి ఈవెంట్ లేదు" అని తేల్చిచెప్పారు. ఇదివరకు 2011 ఆగస్టు 31న మెస్సీ తొలిసారి ఇండియా వచ్చాడు. కోల్కతాలో వేనిజువెలాతో ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడాడు. అప్పుడు మెస్సీకి జరిగిన స్వాగతం 'మెస్సీ ఫీవర్'గా మారింది. 75,000 మంది సామర్ధ్యంతో సాల్ట్ లేక్ స్టేడియం కిక్కిరిసిపోయింది.



# ఐదవ టెస్ట్‌కు రోహిత్ శర్మ..

- భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదవ టెస్ట్ మ్యాచ్
- ఐదవ టెస్ట్‌కు హాజరైన రోహిత్ శర్మ
- ఇంగ్లండ్ పర్యటనకు ముందే రిటైర్మెంట్

ఆండర్సన్‌టెండూల్కర్ ట్రోఫీలో భాగంగా లండన్‌లోని ఓవల్ మైదానంలో భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదవ టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ టెస్ట్‌కు టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ హాజరయ్యాడు. మూడో రోజైన శనివారం ఆటను చూసేందుకు రోహిత్ ఓవల్ మైదానానికి వచ్చాడు. ఈరోజు ఆట ఆరంభమైన గంట తర్వాత హిట్‌మ్యాన్ స్టేడియంలోకి వచ్చాడు. వీఐపీ గ్యాలరీ నుంచి మ్యాచ్‌ను వీక్షించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.
ఇంగ్లండ్ పర్యటనకు ముందే రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు టీ20 క్రికెట్‌కు సైతం వీడ్కలు చెప్పాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. 2025 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ పేలవ ప్రదర్శన చేశాడు. గత రెండేళ్లుగా టెస్ట్‌ల్లో రోహిత్ పెద్దగా రన్స్ చేయలేదు. దాంతో టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఒత్తిడి చేసిందని, అందుకే రిటైర్మెంట్ ప్రకటించాడని నెట్టింట వార్తలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ విషయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర కీలకం అని న్యూస్ వినిపిస్తున్నాయి.
భారత్ 52 ఓవర్లు ముగిసేసరికి 4 వికెట్ల నష్టానికి 221 రన్స్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ సెంచరీ బాదాడు. జైస్వాల్ సహా కరుణ్ నాయర్ 9 పరుగులతో క్రీజులో ఉన్నాడు. అంతకుముందు ఆకాష్ దీప్ (66) హాఫ్ సెంచరీ బాదాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (11) నిరాశపరిచాడు. భారత్ ప్రస్తుతం 200 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంకా 150 పరుగులు చేస్తే భారత్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కరుణ్ మంచి ఇన్నింగ్స్ ఆడాల్సిన అవసరం ఉంది. జడేజా, జురెల్, సుందర్ ఉన్న నేపథ్యంలో భారత్ భారీ స్కోర్ చేసే అవకాశాలు ఉన్నాయి.



# ఇదేంటి 'కుమార'.. ఇంగ్లాండ్‌కు 12వ ప్లేయర్‌గా మారిపోయావా?

ఇంగ్లాండ్ భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. బౌలర్ల దెబ్బకు బ్యాటర్లు ఇబ్బందిపడితే.. వరుణుడు అప్పుడప్పుడు పలకరించి వెళ్తున్నాడు. సిరీస్‌ను సమం చేయాలనే ఉద్దేశంతో ఉన్న టీమ్‌ఇండియాను అడ్డుకోవడానికి ఇంగ్లాండ్ ప్లేయర్లు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. గత రెండు టెస్టుల్లో ఇరుజట్ల మధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయో అందరికీ తెలిసిందే. ఇప్పుడు కూడా అదే హాట్ వాతావరణం కొనసాగుతోంది. ఇప్పుడు మాత్రం భారత్‌కు ఇంగ్లాండ్ ప్లేయర్ల నుంచి పెద్దగా 'మాటల' యుద్ధం లేకపోయినా.. వారి తరఫునే మైదానంలోకి దిగినట్లుగా ఓ పర్సన్ వ్యవహరిస్తున్నాడు. అతడెవరో కాదు ఫీల్డ్ అంపైర్ కుమార్ ధర్మసేన. ఎందుకో టీమ్‌ఇండియా అంటే ఈ అంపైర్‌కు కాస్త చిన్నచూపే నని క్రికెట్ విశ్లేషకులు చెబుతారు. ఇప్పుడు కూడా ఇంగ్లాండ్‌కే వత్తాసు పలుకుతున్నట్లు అతడు ప్రవర్తించిన తీరు విమర్శలకు దారితీస్తోంది. కేఎల్ రాహుల్‌తో సంభాషణ ఇప్పుడు వైరల్‌గా మారింది.

ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో జో రూట్ బ్యాటింగ్ చేస్తుండగా ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌కు వచ్చాడు. అద్భుతంగా సంధించిన బంతిని రూట్ ఆడలేకపోయాడు. ఈసందర్భంగా రూట్ ప్రసిద్ధ్‌ల మధ్య చిన్నపాటి మాటల యుద్ధం చోటుచేసుకుంది. వెంటనే రూట్ ఓ బౌండరీ కొట్టడంతో పరిస్థితి ఇంకాస్త ఉద్వేగంగా మారింది. ఫీల్డ్ అంపైర్లు అసాన్ రజా, కుమార్ ధర్మసేన కలగజేసుకొని పరిస్థితిని సద్దుమణిగేలా చేశారు. ప్రసిద్ధ్‌ను జోరూట్ ఎగతాళి చేసినట్లు వ్యాఖ్యలు చేయడంతో కేఎల్ అండగా నిలిచేందుకు ముందుకువచ్చాడు. గొడవ గురించి తెలుసుకోవడానికి ధర్మసేనను సంప్రదించాడు. అయితే, ఈ శ్రీలంక అంపైర్‌కు కేఎల్ అడగడం నచ్చలేదేమో. అలా అడగకూడదన్నట్లుగా సమాధానం ఇచ్చాడు. వీరిద్దరి మధ్య సంభాషణ ఇలా..

**రాహుల్:** మమ్మల్ని ఏం చేయమంటారు? నిశ్శబ్దంగా ఉండమంటారా?

**ధర్మసేన:** ఎవరైనా బౌలర్ ఇలా వస్తే మీకు ఇష్టమేనా? మీరు అలా ప్రవర్తించడం సరికాదు.

**రాహుల్:** అయితే మమ్మల్ని ఏం చేయమంటారు? బ్యాటింగ్, బౌలింగ్ చేసి వెళ్లిపోమంటారా?

**ధర్మసేన:** ఈ విషయాలు మనం ఆట ముగిశాక మాట్లాడుకుందాం. ఇప్పుడు మాత్రం అలా వద్దు.

**అంతకుముందు డీఆర్ఎస్ విషయంలోనూ..**

ఐదో టెస్టులో భారత తొలి ఇన్నింగ్స్ సమయంలో కుమార్ ధర్మసేన వ్యవహరించిన తీరుపై ఇప్పటికే విమర్శలు వచ్చాయి. 'డీఆర్ఎస్' తీసుకోనివ్వకుండా ఇంగ్లాండ్ బౌలర్లకు అనుకూలంగా ప్రవర్తించాడని భారత అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయిసుదర్శన్ ఎదుర్కొన్నాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని ఆడే క్రమంలో సాయి సుదర్శన్ కింద పడ్డాడు. అయితే, బంతి బ్యాట్‌కు తాకింది. ఈ విషయాన్ని గమనించని ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. కానీ, అంపైర్ కుమార్ ధర్మసేన 15 సెకన్ల డీఆర్ఎస్ టైమర్ ముగియక ముందే బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ అయిందని తన చేతివేళ్లతో సంజ్ఞ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఇంగ్లిష్ జట్టు డీఆర్ఎస్ కోరితే ఒక రివ్యూను కోల్పోయేది. ఇప్పుడీ ఘటనతో ఇంగ్లాండ్‌కు ధర్మసేన అనధికారిక 12వ ప్లేయర్‌గా మారాడంటూ విమర్శలు చేస్తున్నారు.




# డబ్ల్యూసీఎల్ ఎఫెక్ట్.. ఇక అక్కడ 'పాకిస్థాన్' పేరుపై బ్యాన్!

ప్రపంచ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్స్ దెబ్బకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఇక క్రికెట్ ఆడకూడదని అభిమానుల నుంచి వచ్చిన విజ్ఞప్తితో భారత మాజీ క్రికెటర్లు బహిష్కరించిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్థాన్ పేరును ప్రైవేటు లీగుల్లో వాడేందుకు అనుమతిని రద్దు చేస్తూ పీసీబీ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ వినియోగించుకోవాలని అనుకుంటే మాత్రం బోర్డు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలంటూ పాక్ క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.
''గత గురువారం జరిగిన బోర్డు సమావేశంలో చాలా విషయాలపై చర్చించాం. అందులో డబ్ల్యూసీఎల్ టోర్నీ కూడా ఉంది. పాక్‌తో భారత్ ఛాంపియన్స్ ఆడేందుకు నిరాకరించింది. ఇకనుంచి భవిష్యత్తులో ఇలాంటి టోర్నీల్లో పాకిస్థాన్ పేరుతో ఆడాలంటే అనుమతి తీసుకోవాల్సిందే. లేకపోతే ఆడేందుకు వీల్లేదు. ఒకవేళ ఏ లీగ్‌లోనైనా ఉపయోగిస్తే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పీసీబీకి మాత్రమే 'పాకిస్థాన్' పేరును వాడేందుకు హక్కు ఉంది'' అని పీసీబీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే డబ్ల్యూసీఎల్ ఫైనల్‌కు పాకిస్థాన్ ఛాంపియన్స్ చేరుకున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో ఆడేందుకు ఆ జట్టుకు పీసీబీ అనుమతి ఇచ్చింది.

# ఐదో టెస్ట్.. ఇంగ్లాండ్ ఆటగాళ్లతో పాటు సిరాజ్ కూడా తలు వైట్ బ్యాండ్..!

టీమిండియాఇంగ్లాండ్ జట్ల మధ్య లండన్‌లోని ఓవల్ వేదికగా ప్రస్తుతం 5వ టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 224 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ జట్టు 247 పరుగులు చేసింది. మ్యాచ్ రెండో రోజు ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ గ్రాహం థోర్ప్ మతికి నివాళిగా.. ఇంగ్లాండ్ క్రికెటర్లందరూ అతనికి గుర్తుగా వైట్ బ్యాండేజ్ ధరించారు. వారితో పాటు టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ కూడా తలకు వైట్ బ్యాండెజ్ ధరించడం విశేషం. టీమిండియా బౌలింగ్ చేసిన సమయంలో మహమ్మద్ సిరాజ్ కూడా బ్యాండ్ ధరించాడు.

**తలకు వైట్ బ్యాడ్ పెట్టుకున్న సిరాజ్**

ఇటీవల ఓ ఫుట్ బాల్ క్రికెటర్ మరణిస్తే కూడా స్టేడియంలో అతనికి సంతాపం ప్రకటించాడు సిరాజ్. తన మనస్తత్వాన్ని చాటి చెబుతున్నాడు. ఒకవేళ గ్రాహం థోర్ప్ ఉండి ఉంటే.. ఆగస్టు 01వ తేదీ నాటికి 56 సంవత్సరాలు పడేవి. గత ఆగస్టులో సర్రెలోని రైల్వే స్టేషన్ లో రైలు ఢీ కొని మరణించిన బ్యాటర్‌ను గుర్తుంచుకోవడానికి.. అతని కుటుంబం, స్నేహితులు, సహచరులు ఓవల్ లో ఏ డే ఫర్ థోర్ప్ ని జరుపుకున్నారు. ఇంగ్లాండ్ క్రికెటర్.. ఎడమచేతి వాటం ఆటగాడు. 1993 నుంచి 2025 వరకు 100 టెస్ట్ మ్యాచ్ ల్లో 44.66 సగటుతో 6,744 టెస్టు పరుగులు చేశాడు. శిక్షణ సమయంలో ఆటగాళ్లు థోర్ప్ సిల్హౌట్.. అతని తొలి అక్షరాలతో హెడ్ బ్యాండ్ లను ధరించారు. అతని భార్య అమండా.. కుమార్తె ఎమ్మా భారత్ రెండో రోజు ఆటకు ముందు బెల్ మోగించడానికి హాజరయ్యారు.




# జపాన్‌లో 'మనం' రిలీజ్

తెలుగు సినిమా పరిశ్రమలో ఒక ఐకానిక్ చిత్రంగా గుర్తింపు పొందిన 'మనం' సినిమా మరోసారి వెండి తెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. 2014 మే 23న తొలిసారి విడుదలైన ఈ చిత్రం, ఇప్పుడు జపాన్‌లో 2025 ఆగస్టు 8న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా, అక్కినేని నాగార్జున తన జపనీస్ అభిమానులతో వర్చువల్‌గా సంభాషించనున్నారు. 'మనం' సినిమా అక్కినేని కుటుంబానికి చెందిన మూడు తరాల నటులను ఒకే తెరపై చూపించిన అరుదైన సినిమా. ఈ సినిమాలో దిగ్గజ నటుడు అక్కినేని నాగేశ్వరరావు (ANR), అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ అక్కినేని నటించారు.

విక్రమ్ కుమార్ దర్శకత్వంలో, అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ సినిమా ప్రేమ, పునర్జన్మల చుట్టూ తిరిగే ఒక ఫాంటసీ డ్రామాగా రూపొందింది. సమంత రూత్ ప్రభు, శ్రియ శరణ్ కూడా ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. జపాన్‌లో అక్కినేని నాగార్జునకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అక్కడి అభిమానులు ఆయనను ప్రేమగా 'నాగ్ సామా' అని పిలుస్తారు. ఈ రీరిలీజ్ ద్వారా, 'మనం' సినిమా జపనీస్ అభిమానులకు ఒక సినిమాటిక్ ట్రీట్. నాగార్జున వర్చువల్‌గా ఒక స్క్రీనింగ్‌కు హాజరై, అభిమానులతో సంభాషించనున్నారు. 2014లో విడుదలైనప్పుడు, 'మనం' సినిమా తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద దాదాపు 50 కోట్ల రూపాయలు వసూలు చేసి హిట్ అయింది.

# హీరోకు భయంకరమైన రోగం..

ఈ నడుమ సినీ నటులు అనారోగ్యాలకు గురవుతూ దీన స్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు. తాజాగా ఓ హీరోకు భయంకరమైన రోగం వచ్చింది. ఇంకొన్ని రోజులు మాత్రమే బతుకుతానని స్వయంగా చెబుతున్నాడు. ఆయన ఎవరో కాదు అభినయ్ కింగర్. ఈయన మలయాళ హీరో. ప్రముఖ నటి టి.పి.రాధామణి కొడుకు. ప్రస్తుతం తీవ్ర అనారోగ్యతో బాధపడుతున్నాడు. అభినయ్ తళుల్లువదో ఇళమై సినిమాతో యాక్టర్‌గా పరిచయం అయ్యాడు. జంక్షన్ అనే తమిళ సినిమాలో హీరోగా కూడా చేశాడు. ఆ తర్వాత వరుస సినిమాల్లో కీలక పాత్రలు చేస్తూ సౌత్‌లో మంచి గుర్తింపు సాధించాడు. కానీ కాలం ఆయన్ను దారుణంగా మార్చేసింది.

ఆయన కొంత కాలంగా కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇంకోవైపు ఫైనాన్షియల్ పొజీషన్ కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఒక చిన్న ఇంట్లో ఉంటూ ప్రభుత్వం నడిపిస్తున్న క్యాంటీన్‌లో తింటున్నాడు. ఆయన దీన స్థితి గురించి తెలుసుకున్న తమిళ కమెడియన్ కేపీవై బాలా అభినయ్ ను కలిసి పరామర్శించాడు. అతనికి లక్ష రూపాయల సాయం చేశాడు. ఈ సందర్భంగా అభినయ్ తాను ఏడాది మాత్రమే బతుకుతానని ఎమోషనల్ అయ్యాడు. తనకు వేరే దారి లేదని ఏడ్చేశాడు. నువ్వు త్వరగానే కోలుకుంటావ్.. మళ్లీ సినిమాలు చేస్తావ్ అంటూ కమెడియన్ కేపీవై బాలా అతన్ని ఓదార్చాడు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.

# ఎన్టీఆర్ అన్న కోసం మా మూవీ టైటిల్ మార్చుకున్నాం: విజయ్ దేవరకొండ



'కింగ్డమ్' మూవీకి తొలుత 'నాగ దేవర' అనే టైటిల్ అనుకున్నామని, ఎన్టీఆర్ 'దేవర' కోసం ఆ టైటిల్ వదులుకున్నామని కథానాయకుడు విజయ్ దేవరకొండ అన్నారు. ఆయన కీలక పాత్రలో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం విజయ్ దేవరకొండ విలేకరులతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

''కింగ్డమ్' విషయంలో ఒత్తిడి ఉన్న మాట వాస్తవమే. ఇదే కాదు, ప్రతి సినిమాకు నాకు ఒత్తిడి ఉంటుంది. ఇంతకుముందు చేసిన సినిమా హిట్ అయిందని ప్రశాంతంగా కూర్చోలేం కదా. ఇది విజయం సాధిస్తే, తర్వాత సినిమాకు రిలాక్స్ అయిపోలేం కదా. 'కింగ్డమ్'కు తెలుగుతో పాటు, తమిళంలో మంచి ఆదరణ దక్కుతోంది''

''ఈ మూవీలో అనేక పార్శ్వాలు ఉన్నాయి. ఈ కథను నాకు చెప్పిన తర్వాత దీనిని మూడు గంటల్లో చెప్పటం కష్టమనిపించింది. మొదటి పార్ట్‌లో సూరి జర్నీ మాత్రమే చూపించాం. ముఖ్యంగా అన్నను వెతుక్కుంటూ ఎలా వెళ్లాడన్నది మాత్రమే తీశాం. అయితే, చివరి 20 నిమిషాల్లో సూరి లక్ష్యం మారిపోతుంది. ఒక కానిస్టేబుల్ కథతో మొదలై రాజు అవడంతో ఈ భాగం ముగిసింది''

ఈ కథ వినగానే రిఫరెన్స్ కోసం 'వైకింగ్స్', 'ది లాస్ట్ కింగ్డమ్' వంటి సిరీస్‌లు వరుసగా చూశా. ఇక కానిస్టేబుల్ కనిపించే తొలి సన్నివేశాల్లో చాలా సన్నగా కనిపిస్తా. 'ఫ్యామిలీస్టార్' చేయడానికి ముందు కొన్ని రోజుల పాటు చేసిన షెడ్యూల్ అది. ఆ తర్వాత స్పైగా, పోరాట యోధుడిగా కనిపించేందుకు ఆరు నెలలు ప్రత్యేక కసరత్తులు చేశా''

''కింగ్డమ్' పార్ట్2'లో కచ్చితంగా స్టార్ హీరో ఉంటారు. అయితే, సోషల్ మీడియాలో 'రానా' అంటూ జరుగుతున్న చర్చలో నిజం లేదు. ఎవరనేది దర్శకుడు గౌతమ్ చెబుతారు.

''నెగిటివిటీ గురించి నేను పెద్దగా ఆలోచించను. అది చాలా సాధారణమైంది. దాని గురించి నాకు ఎలాంటి కంప్లయింట్స్ లేవు. 10ఏళ్ల కిందట నేను ఎవరికీ తెలియదు. ఇంత మంది మనల్ని చూడటానికి వస్తున్నారంటే అది నా అదృష్టం. అభిమానులు, ప్రేక్షకులు పంచే ప్రేమ అది''

''అర్జున్‌రెడ్డి'కి బెస్ట్ యాక్టర్ అవార్డు తీసుకున్నప్పుడు గర్వంగా అనిపించింది. ఆ మూవీ ఆడియో ఫంక్షన్‌కు వందల మంది వచ్చారు. మనకోసం వస్తున్న వారి కోసం ఏదైనా చేయాలనిపించింది. నాకు వచ్చిన అవార్డును వేలం వేస్తే రూ.25లక్షలు వచ్చాయి. వాటిని మంచి పనులకు ఉపయోగించా. అసలు 'అర్జున్‌రెడ్డి'కి నేను తీసుకున్న పారితోషికం రూ.5లక్షలు. అప్పట్లో అంత పెద్ద అమౌంట్ నేను చూడలేదు.

'కింగ్డమ్'లో పాట తీసేయాలన్న నిర్ణయం దర్శకుడు గౌతమ్, ఎడిటర్ నవీన్‌నూలిదే. పాటను ముందుగానే విడుదల చేశాం. అందులో స్పై ఏజెంట్‌గా సమాచారాన్ని ఎలా సేకరిస్తానన్నది చూపించాం. అది అందరికీ తెలిసింది. దాని గురించి మళ్లీ 3 నిమిషాలు సినిమాలో ఎందుకనిపించింది. ఇప్పుడు తీయడంతో అందరూ అడుగుతున్నారు (నవ్వులు)

''షిప్‌లాగే సీన్‌ను మే నెలలో మండుటెండల్లో తీశాం. అది తీసేటప్పుడు ఓ మంచి సన్నివేశం చేస్తున్నామన్న సంతృప్తి ఉంది. 'జెర్సీ'లో ఉన్న మూమెంట్ అనే ఆలోచనతో చేయలేదు. ఇప్పుడు ప్రేక్షకులు ఆ సీన్ గురించి గొప్పగా మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది.

''నేను ఏ డైలాగ్ చెప్పినా యాసలో ఉందని అంటున్నారు. 'కల్కి'లో నాగ్ అశ్విన్ రాసిన డైలాగ్‌నే చెప్పాను. ఏం చేస్తాం. దేవుడు నాకిచ్చిన గొంతు అది. అసలు అర్జునుడు మాతృభాష ఏంటి?ఎలా మాట్లాడతాడు? ఏమైనా రిఫరెన్స్‌లు ఉంటాయా? ప్రతి విషయంలోనూ యాస గురించి మాట్లాడితే నేనేం చెప్పను''

ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో ఓ మూవీ చేస్తున్నా. రాయలసీమ నేపథ్యంలో సాగే కథ అది. అలాగే రవి కిరణ్ కోలాతో చేసే కథ కూడా చాలా వైవిధ్యమైనది. వాళ్లు సినిమా కోసం చేసే వర్క్‌నాకు చాలా కష్టం. ప్రతిది డీటెయిలింగ్‌గా చెప్పాలనుకుంటారు.



# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్..!

టాలీవుడ్ యాక్ట్రెస్, పాపులర్ యాంకర్ అనసూయ మరోసారి అభిమానులపై మండిపడింది. ప్రకాశం జిల్లా మార్కాపురం లోని ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొన్న అనసూయ పట్ల కొందరు యువకులు అసభ్యంగా ప్రవర్తించారు. ఆమెను చూసి అసహజంగా కామెంట్లు వేస్తూ అశ్రద్ధగా ప్రవర్తించడంతో.. ఆమె ఏ మాత్రం వెనుకాడకుండా వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పింది. "చెప్పు తెగుద్ది మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య ఉంటే వాళ్లని కూడా ఇలాగే కామెంట్లు చేస్తారా? పెద్దవాళ్లకు మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పించలేదా?' అంటూ అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆమె ధైర్యంగా నిలబడి స్పందించిన తీరు పలువురిని ఆశ్చర్యపరిచింది. రంగమ్మత్త రియాక్షన్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అనసూయను వ్యాఖ్యాలపై నెటిజన్లు స్పందిస్తూ.. 'ఈజ్ ఆర్ స్పోక్ పర్సన్!' అంటూ ఫీమెల్ సేఫ్టీ విషయంలో ఆమె స్పందనను ప్రశంసిస్తున్నారు. ఒక పబ్లిక్ ఫిగర్‌గా ఆమె చూపిన తెగువ, స్పష్టత, సోషల్ సెన్సిబిలిటీ నిజంగా ప్రశంసనీయం.

# మా పదేళ్ల పోరాటానికి ఈ అవార్డులే నిదర్శనం: 'ది కేరళ స్టోరీ' దర్శకుడు

దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సినిమా 'ది కేరళ స్టోరీ' (The Kerala Story). సినీ రంగంలోనే కాదు, రాజకీయంగానూ ప్రకంపనలు సృష్టించిన ఈ చిత్రం తాజాగా ప్రకటించిన జాతీయ అవార్డుల్లో రెండు విభాగాల్లో పురస్కారాలను దక్కించుకుంది. ఉత్తమ దర్శకుడిగా సుదీప్తో సేన్ (Sudipto Sen) ఎంపిక కాగా.. ఉత్తమ ఛాయాగ్రహణం విభాగంలో 'ది కేరళ స్టోరీ' గాను పసంతను మొహపాత్రో అవార్డు సొంతం చేసుకున్నారు. దీనిపై దర్శకుడు స్పందిస్తూ 10 ఏళ్ల పోరాటానికి ఈ అవార్డు నిదర్శనమని అన్నారు.

''నాకు ఆనందంగా ఉంది. కానీ, ఉత్తమచిత్రంగా ఎంపికై ఉంటే ఇంకా ఆనందంగా ఉండేవాడిని (71st National Film Awards). ప్రేక్షకుల ఆశీస్సుల వల్లే మాకు ఈ అవార్డు వచ్చింది. ప్రజలు ఇప్పటికీ సోషల్ మీడియాలో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటూనే ఉన్నారు. ఓటీటీలో విడుదలయ్యాక దీనికి మరింత ఆదరణ దక్కింది. 70 వారాల్లో దాదాపు 35 వారాలకు పైగా ఈ సినిమా టాప్ 10లో ఉంది. ప్రేక్షకులు మాపై చూపిన ప్రేమకు ఇదే నిదర్శనం. ఈ సినిమా ఇంత విజయం సాధిస్తుందని ప్రారంభించినప్పుడు ఊహించలేదు. దీనికోసం దశాబ్దకాలం పాటు చేసిన పరిశోధనలకు, మా పోరాటాలకు ఈ అవార్డు ప్రతిఫలంగా అనిపిస్తోంది. ప్రేక్షకులు కూడా మొదట ఈ సినిమా కేవలం ఓ మతానికి సంబంధించినదిగా భావించారు. దీన్ని చూశాక వారి భావన తప్పు అని అర్థం చేసుకున్నారు. ప్రతిఒక్కరికీ ఇది కనెక్ట్ అయింది'' అని దర్శకుడు చెప్పారు. ఈ అవార్డు వచ్చాక అదాశర్మకు ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలిపారు.




'ది కేరళ స్టోరీ'లో ముఖ్య పాత్ర పోషించిన అదా శర్మ (Adah Sharma) కూడా ఆనందం వ్యక్తం చేశారు. ఈ మూవీ చూసి భావోద్వేగానికి గురైన వారితో పాటు దీన్ని ట్రోల్ చేసి చర్చనీయాంశంగా మార్చిన వారికి కూడా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన మహిళా ప్రాధాన్యత చిత్రంగా ఇది నిలిచిందన్నారు. ఈ విజయానికి కారణమైన వారందరికీ రుణపడి ఉంటానన్నారు. ఇక ఈ సినిమాకు అవార్డులు రావడంపై నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా కూడా స్పందించారు. ఇది డబుల్ విజయమని అన్నారు. దీన్ని గుర్తించినందుకు జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. దీని చుట్టూ గతంలో వివాదాలు నెలకొన్నప్పటికీ సరైన గౌరవాన్ని ఇచ్చారని కృతజ్ఞతలు చెప్పారు.

**'ది కేరళ స్టోరీ'కి అవార్డు అందుకే ఇచ్చాం: జ్యూరీ సభ్యుడు**

ఇక ఈ సినిమాకు అవార్డులు రావడంపై కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. కేరళ సీఎం పినరయి విజయన్ కూడా ఈ సినిమాకు అవార్డులు రావడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది కేరళను అవమానించడమేనని ఆరోపించారు. తాజాగా జ్యూరీ సభ్యుల్లో ఒకరైన అశుతోష్ గోవారికర్ ఈ విమర్శల నేపథ్యంలో మాట్లాడారు. దీనికి సినిమాటోగ్రఫీ అవార్డు ఇవ్వడానికి గల కారణాన్ని వివరించారు. ఇందులో సినిమాటోగ్రఫీ చాలా స్పష్టంగా ఉందన్నారు. సినిమాకు తగినట్లు ఉందని దానిని మాత్రమే పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. అందుకే అవార్డు ఇచ్చినట్లు వెల్లడించారు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: GATTIMI SATISH KUMAR, RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465